RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







## 2025-26 SSC ఫలితాలలో అభినవ్ ప్రభంజనం

## 45/45 100% రిజల్ట్స్‌తో అభినవ్

### అత్యధిక మార్కులు సాధించిన మా అభినవ్ ఆణిముత్యాలు



**577** /600
జి.విశ్వతేజ
H.T.No: 2631106126



**576** /600
కె.అంజని
H.T.No: 2631105878



**575** /600
యం.చరిత
H.T.No: 2631106212

అడ్మిషన్లు ప్రారంభమైనవి

మంచి హాస్టల్ వసతి కలదు

బస్సు సౌకర్యం కలదు

**P.V. రమణ**
కరస్పాండెంట్



# అభినవ్ హైస్కూల్

(తెలంగాణ ప్రభుత్వముచే గుర్తించబడినది)

నర్సరీ నుండి 10వ తరగతి వరకు (ఇంగ్లీష్ మీడియం)

పంపింగ్‌వెల్ రోడ్, ఖమ్మం, Cell : 7569845563, 9949979779

RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక









ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 31, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 02 - మే - 2026, వెల రూ.5/-

# ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన మేడే గిఫ్ట్ ఇదే

## కార్మికుల సంక్షేమం రేవంత్ రెడ్డికి పట్టడం లేదు

- ★రాహుల్ గాంధీ ఆటో ఎక్కితే, ఆ డ్రైవర్ తన రెండు ఆటోలు అమ్ముకున్నాడు
- ★ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం అలవాటుగా మారింది
- ★రూపాయి పాతాళానికి పడిపోతుంటే, సిలిండర్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి



హైదరాబాద్: ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అలవాటుగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 80 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా కమర్షియల్ సిలిండర్ గ్యాస్ ధరలు పెరిగాయని మిగతా..2లో

## రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర... తీవ్రంగా స్పందించిన రాహుల్ గాంధీ




మూడు నెలల కాలంలో 81 శాతం పెరిగింది

- ఈ ధర పెంపు ఎన్నికల బిల్లు అని చురక
- రూ.993 పెరగడమంటే ఒకరోజులో నమోదైన అత్యధిక పెరుగుదల అన్న రాహుల్ గాంధీ

## త్వరలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయా?

అంతర్జాతీయ మార్కెట్‌లో భారీగా పెరిగిన చమురు ధరలు




అసెంబ్లీ ఎన్నికల తర్వాత పెరగవచ్చని అభిప్రాయపడిన విశ్లేషకులు

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును కొట్టిపారేయలేమన్న ప్రభుత్వ వర్గాలు

## డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్

సాదరంగా స్వాగతం పలికిన ఉన్నతాధికారులు



క్షేత్ర స్థాయి నుంచి అత్యున్నత స్థాయి వరకు విశేష అనుభవం ఉన్న అధికారి ఆనంద్

హైదరాబాద్: రాష్ట్ర నూతన డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని మిగతా..2లో

## ఇరు రాష్ట్రాల ప్రజలు ఉక్కిరి బిక్కిరి

### తెలుగు రాష్ట్రాలకు ఐఎండీ బిగ్ అలర్ట్

- ద్రోణి ప్రభావంతో.. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- బలమైన ఈదురు గాలులు సహా పిడుగులతో కూడిన జల్లులు కురుస్తాయి
- తెలంగాణ, ఏపీలో పలు జిల్లాల్లో ఇప్పటికే గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు




హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. అదే సమయంలో ద్రోణి ప్రభావంతో అక్కడక్కడా వర్షాలు పడుతున్నాయి. ఈ భిన్నవాతావరణంలో ఇరు రాష్ట్రాల ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. అకాల వర్షాలతో రైతులూ పంట నష్టపోతున్నారు. ఈ లోపు వాతావరణ శాఖ ఇరు రాష్ట్రాలను మిగతా..2లో

## ఒకవైపు గ్యాస్ కొరత... మరోవైపు పెట్రోల్ బాదుడు...




### పాక్‌లో ప్రజల కష్టాలు

పాకిస్థాన్‌లో భారీగా పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

లీటర్ డీజిల్‌పై 19.39, పెట్రోల్‌పై 6.51 పాక్ రూపాయల పెంపు

వ్యవసాయ, రవాణా రంగాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం

## రాజకీయాలకు దూరం.. మహనీయులకు దగ్గర

### రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దడమే లక్ష్యం

- విద్యాశాఖలో లోకేశ్ మార్క్.. ఫొటోల్లేకుండానే విద్యార్థుల ఫలితాల ప్రకటన
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫలితాలతో వినూత్న ప్రచారానికి శ్రీకారం
- సీఎం, మంత్రి ఫొటోలు లేకుండా విద్యార్థుల ఫొటోలతోనే పేపర్ ప్రకటనలు
- ప్రభుత్వ పథకాలకు డొక్కా సీతమ్మ, సర్వేపల్లి వంటి మహనీయుల పేర్లు
- స్కూల్ వస్తువులపై నేతల ఫొటోలు, పార్టీ రంగులు ఉండవన్న మంత్రి



అమరావతి: ఏపీ విద్యావ్యవస్థలో నూతన శకానికి నాంది పలుకుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిభను చాటిచెబుతూ, మిగతా..2లో

## "దటీజ్ చంద్రబాబు"..

### సీఎం విందులో మంత్రుల ఆసక్తికర వ్యాఖ్యలు



విశాఖ స్టీల్ ప్రైవేటీకరణను ఆపి రూ.11 వేల కోట్లు ఇప్పించడం చంద్రబాబు ఘనత

- బిజినెస్ రిఫార్మర్ అవార్డు వేళ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు ఆత్మీయ విందు
- పరిశ్రమల గ్రౌండింగ్ వరకు విశ్రమించవద్దని చంద్రబాబు చెబుతారన్న మంత్రి టీజీ భరత్
- పట్టిసీమను విమర్శించిన వారికి రూ.50 వేల కోట్ల సంపదతో సమాధానమిచ్చారన్న నిమ్మల

అమరావతి: 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025' అవార్డు అందుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, వివిధ శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులకు ఆత్మీయ విందు ఇచ్చారు. మిగతా..2లో

## సిద్ధరామయ్య సీఎంగా కొనసాగుతారు

కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి స్పందించిన మల్లికార్జున ఖర్గే




పార్టీ అధిష్ఠానం కూడా త్వరలో ఈ అంశంపై చర్చిస్తుందన్న ఖర్గే

తాను సీఎం కావడానికి ఆ కుర్చీ ఖాళీగా లేదని వ్యాఖ్య

## తల్లి కౌగిట్లోనే ప్రాణాలు విడిచిన చిన్నారి.. కన్నీరు పెట్టిస్తున్న జబల్‌పూర్ ఘటన



### జబల్‌పూర్ బార్గీ డ్యామ్‌లో పడవ బోల్తా, 9 మంది మృతి

- తుపాను కారణంగా అదుపుతప్పి నీట మునిగిన బోటు
- తల్లి కౌగిలిలోనే ప్రాణాలు విడిచిన నాలుగేళ్ల చిన్నారి
- హృదయ విదారక దృశ్యం చూసి కన్నీళ్లు

# 22 నెలల్లో రూ.63 వేల కోట్లు పెన్షన్లకు ఖర్చు చేశాం

- ★మేడే సందర్భంగా పమిడిముక్కలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ★కార్మికుల కోసం రాష్ట్రంలో 15 చోట్ల వసతులతో కూడిన లేబర్ అడ్డాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటన
- ★గత 22 నెలల్లోనే పింఛన్ల కోసం రూ.63 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని వెల్లడి
- ★పునరుద్ధరించిన కార్మిక సంక్షేమ పథకాలు, కొత్త ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణంపై హామీ
- ★ప్రజలతోనే తన నిబద్ధత అని, ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తానని స్పష్టీకరణ



అమరావతి: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా సీఎం చంద్రబాబు కార్మికులకు అండగా నిలుస్తూ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 15 ముఖ్య ప్రాంతాల్లో కార్మికుల కోసం ప్రత్యేకంగా 'లేబర్ అడ్డాలు' ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలోని పమిడిముక్కలలో మిగతా..2లో

## దేశంలో తొలి బారియర్-ఫ్రీ టోల్ ప్లాజా ప్రారంభం

దేశంలో కొత్త శకం.. ఇక టోల్ ప్లాజాలో ఆగక్కర్లేదు!



ఢిల్లీ: దేశంలో టోల్ వసూళ్ల విధానంలో ఒక విప్లవాత్మక మార్పునకు శ్రీకారం చుట్టారు. వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగకుండానే ప్రయాణం చేందుకు వీలు కల్పించే భారతదేశపు మొట్టమొదటి బారియర్-ఫ్రీ టోల్ ప్లాజా కార్యకలాపాలు ప్రారంభం చింది. ముంబై -ఢిల్లీ జాతీయ రహదారి మిగతా..2లో

## పదో తరగతి ఫలితాల అనంతరం విద్యార్థులకు ముఖ్యమైన సందేశం

**: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ డి రామారావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో ఇటీవల ప్రకటించిన పదో తరగతి ఫలితాలలో కొంతమంది విద్యార్థులు ఆశించిన ఫలితాలను సాధించ లేకపోయారు. ఈ పరిస్థితిలో విద్యార్థులు నిరాశ, ఒత్తిడి, సిగ్గు, భయం వంటి భావాలకు లోనవుతారని గమనించబడింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తరఫున విద్యార్థులు, తల్లిదండ్రులు, సమాజానికి క్రింది సూచనలు తెలియజేశారు. విద్యార్థులకు సూచనలను వివరించారు. పరీక్షలో విఫలం కావడం జీవితంలో విఫలం కావడం కాదు. ఇది కేవలం ఒక దశ మాత్రమే. మీ ప్రతిభ ఒక పరీక్షతో నిర్ణయించబడదు. మీలో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించండి. మీ భావాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులతో పంచుకోండి. ఒంటరిగా ఉండకండి. ఆందోళన లేదా నిరాశ ఎక్కువైతే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించండి. ముఖ్యంగా మీరు 3 డి అనగా సంకల్పం, క్రమశిక్షణ, అంకితభావం, 4 ఆర్ అనగా సమీక్షించడం, సవరించడం, సరిదిద్దడం, ఆమోదించడం వంటివాటిని అవలంబిస్తే మీరే విజేత అవుతారు. తల్లిదండ్రులకు సూచనలను సూచించారు. పిల్లలను తిట్టు, నిందించకండి. వారిని అర్థం చేసుకొని ప్రోత్సహించండి. పిల్లలతో ఓపికగా మాట్లాడి వారి భావాలను వినండి. ఇది తాత్కాలికమని చెప్పి వారికి మరో అవకాశాన్ని చూపండి. సమాజానికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థులను విమర్శించకుండా వారికి ఆత్మవిశ్వాసం కలిగించేలా ప్రవర్తించాలి. ప్రతి విద్యార్థి భవిష్యత్తు విలువైనదని గుర్తించాలి. సహాయం కోసం, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నాయి. అవసరమైతే వెంటనే సంప్రదించండి. టెలి మానస్ సేవలు 14416 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందుబాటులో ఉన్నాయి. ఇది ప్రభుత్వ రంగంలో అర్హత కలిగిన సైకియాట్రిస్ట్ ద్వారా నిర్వహించబడుతున్న సేవలను తెలిపారు. ముగింపు సందేశం. ఒక ఫలితం మీ జీవితాన్ని నిర్ణయించదు. మీరు ప్రయత్నిస్తే విజయమే మీ ముందుంటుంది. ధైర్యంగా ముందుకు సాగండి.

## సదశివాపేట మార్కెట్ యార్డ్ ఆవరణలో మేడే వేడుకలు



నేటి శుభోదయ,: సంగారెడ్డి ప్రతినిధి ఓకే మీ స్థానిక పౌరసరఫరాల గోదాంవద్ద ఘనంగా మేడేలి వేడుకలు దేశ సంపదను సృష్టించేది కార్మికుల రెక్కల కష్టమేనని కార్మికుల త్యాగాలు అమూల్యమైనవని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం 141మేడే సందర్భంగా సదాశివపేటలోని సివిల్ సప్లై గోదాం వద్ద బి ఆర్ టి యుఅనుబంధ సివిల్ సప్లై హమాలి యూనియన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ కే బాబు మియా బిఆర్ టియు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ హమాలీ కార్మికుల కష్టాలు ఎంతో విలువైనవన్నారు. ఉత్పత్తి రంగంలో కార్మికులు భాగం పంచుకొని దేశ సంపదను సృష్టిస్తున్నారన్నారు. మేడే పోరాట స్ఫూర్తితో కార్మికులంతా ఏకం కావాలన్నారు. అనంతరం బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కే బాబు మియా మాట్లాడుతూ మేడే ఒక మహత్తర పోరాటానికి త్యాగానికి సాధించని పని అంటే గౌరవానికి చిహ్నం అన్నారు. రోజుకు 8 గంటల పని విధానం సాధించుకోవడానికి కార్మికులు 1886 మేలో అమెరికావ్యాప్తంగా వేలాదిమంది కార్మికులు పోరాడి తమ హక్కుల సాధనకై పోరాటంలో ఎంతో మంది కార్మికులు అమరులై హక్కులను,చట్టాలను, సాధించి పెట్టారని దాని ఫలితమే మేడే ఉత్సవాలను జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీలమల్లన్న, నాయకులు కొత్త గొల్ల కృష్ణ, చింత సాయి నాథ్, నాగుల విజయ్ కుమార్, సివిల్ సప్లై హమాలి కార్మికులుూఖ.ఖుర్షిద్ పాషా, వీ.ప్రభు,యేసురత్నం,వీణ వాహెద్,ూఖ.పాషా మియా వెంకటేశం, ఔసాద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో 140 వ మే డే ఉత్సవం



ఖమ్మం, నేటి శుభోదయ ::: చింతూరులోని రాజీవ్ ప్రధాన కూడలి వద్ద న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కుంజా దూలయ్య ఆధ్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవం జరిపారు. సందర్భంగా కుంజా దూలయ్య మాట్లాడుతూ 1886 మే 1వ తేదీన 140 సంవత్సరాల క్రితం 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని, శ్రమ దోపిడి కి చరమగీతం పాడాలని కార్మికలోకం కదిలి, అమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్ దగ్గర కార్మికులు జరిపిన ఐక్యత చూసి బెంబేలెత్తిపోయి పోలీసు, మిలిటరీ ని రప్పించి కార్మికులపై కాల్పులు చేయించారని, ఈ కాల్పుల్లో కార్మికుల నెత్తురు ఏరులై పారిందని, ఆ నెత్తురులో ఒక కార్మికుడు తన చొక్కా ముంచి ఎగురవేసిన చొక్కా ప్రపంచవ్యాప్తంగా అరుణ పతాకమై ఐక్యతకు చిహ్నమై నిలిచిందని పేర్కొన్నారు. ఇప్పటి కార్మికులే కాదు ప్రపంచంలోనే ప్రతి శ్రామికుడు అనుభవిస్తున్న హక్కు పోరాటం ద్వారా సాధించిందేనన్నారు. విశ్వ వ్యాప్తంగా శ్రామిక వర్గం నేడు అనుభవిస్తున్న హక్కులన్నీ కార్మికుడి నెత్తురుతో పేరు ఎక్కిన ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి సాధించుకున్న విజయాలు గా శ్రామిక వర్గం గుర్తుపెట్టుకోవాలన్నారు. శ్రామిక వర్గానికి ఎర్రజెండా తోడునీడ ఉంటుందని, ఎర్రజెండాలోని సుత్తి కొడవలి కార్మిక కర్షక ఐక్యత కు గుర్తుగా ఉంటుందని పేర్కొన్నారు. నేటి నుండి 5వ తారీఖు వరకు రంపచోడవరం డివిజన్ లోని 40 గ్రామాల్లో మేడే వారోత్సవ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుంజా దూలయ్య తో పాటు పోడియం వెంకటేశ్వర్లు, గొర్రె నారాయణ, సవలం రాజు, లాడే భాస్కర్, వంజం మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కామంచికల్లో ఘనంగా మేడే వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: కామంచికల్ సిపిఐ శాఖ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు పాటివారిగూడెం నుంచి ప్రారంభమైన ర్యాలీ కామంచికల్లు, ముత్యాల గూడెం మీదుగా పూర్తయింది. ఈ ర్యాలీలో మహిళలు, యువకులు, సిపిఐ పార్టీ కార్యకర్తలు ఎర్రజెండాలు చేబూని అత్యంత ఉత్సవ పూరితంగా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. అనేక సెంట్రల్ లో పార్టీ సీనియర్ నాయకులు నువ్వుల వెంకట కృష్ణారావు, వేములపల్లి రాధాకృష్ణ, నువ్వుల మోహన్ రావు, కాలింగ్ మోహన్ రావు, చెరుకూరి ఉపాజి, గుండ్ర లక్ష్మి పతాక ఆవిష్కరణ చేశారు. డీజే పాటలతో నృత్యాలతో అత్యంత అహ్లాద పూర్తి ప్రదర్శనలో సిపిఐ నాయకులు జంగాల ఉపేందర్, గ్రామ శాఖ కార్యదర్శి షేక్ షాహిన్, సహాయ కార్యదర్శి దేవరపల్లి వెంకటకృష్ణ, మహిళా సమైక్య నాయకురాలు అనంతల శారద, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు గుండ్ర భరత్, దాసరి సత్యనారాయణ, సిపిఐ మండల నాయకులు పల్లె నరసింహారావు, సత్తి రేణుక, సత్తి రవి, తూము సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో - బిజెపి ఫాసిస్ట్ విధానాలను వ్యతిరేకించండి

**-- ఖమ్మం జిల్లా వ్యాప్తంగా1000 చోట్ల పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణలు**

**- సిపిఎం జిల్లా కార్యాలయంలో మేడే జండా ఆవిష్కరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా వ్యాప్తంగా 1000 చోట్ల పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణలు జరిగాయని, మేడే కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా డివిజన్ మండల నాయకులు హాజరై జండా ఆవిష్కరణలు చేయడం జరిగింది అని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు, ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో శుక్రవారం మేడే దినోత్సవం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పార్టీ జెండా ఆవిష్కరించారు.



అనంతరం సిపిఎం జిల్లా ఆఫీసు కార్యదర్శి ఆర్.ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మేడే దినోత్సవం140 సంవత్సరాలు అయితున్నందున ఆస్ఫూర్తితో పెట్టుబడిదారుల పైన, సామ్రాజ్యవాదుల పైన ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు, పెట్టుబడుదారుల ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలకు, వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తున్నరని,అమెరికా సామ్రాజ్యవాదం తమను తాము



రక్షించుట కొరకు, సంక్షోభం నుండి బయటపడేందుకు అమెరికా ఇజ్రాయిల్ కలిసిఇరాన్ పైన యుద్ధం చేస్తుందని అన్నారు.ఈ యుద్దోన్మాద చర్యలకు వ్యతిరేకంగా కార్మికులు వ్యతిరేకించి పోరాటాలు కొనసాగిస్తున్నారు.యుద్ధానికి వ్యతిరేకంగా, సామ్రాజవాదానికి వ్యతిరేకంగా, పెట్టుబడిదారుల ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వర్గ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం చేస్తున్న పోరాటాలు ఇంకా ఉద్ధృతంగా చేయాలని ఆయన కోరారు.మే1వ తేదీని కార్మిక దినోత్సవంగా ప్రపంచమంతటా జరుపుకుంటున్నామని అన్నారు.ఆ కార్మికుల రక్తంతో ఎరుపెక్కిన ఎర్ర జెండా నీడలో అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను నేటి ప్రభుత్వాలు హరించి వేస్తున్నాయన్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దోపిడీకి వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నాయని అన్నారు. దేశంలో ఆరెస్సెస్ ప్రభావంతో బిజెపి పరిపాలన కొనసాగిస్తున్నదని, ఆరోజు 8 గం.ల పని దినాల కోసం పోరాటం చేసి విజయం సాధించినా, నేటికీ 8 గం.ల పని విధానం అమలు జరగడం లేదన్నారు.మన దేశంలో కార్మికుల హక్కులను కాలరాచే నాలుగు లేబర్ కోడ్లను పార్లమెంట్లో ఆమోదించుకున్నప్పటికీ, ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగులుతుందనే ఉద్దేశ్యంతో అమలుపర్చడం లేదన్నారు. మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత లేబర్ కోడ్లను అమలుచేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. వీటి అమలు వలన కార్మికవర్గం తీవ్రంగా నష్టపోతుందని, దీనికి వ్యతిరేకంగా తీవ్ర ప్రతిఘటనా పోరాటాలు చేయాల్సి ఉంటుందన్నారు. కేవలం కార్మికులే కాకుండా ఈరోజు సమాజంలో విద్యార్థులు, యువకులు, మహిళలు, అణగారినవర్గాలు ఇలా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని స్వతంత్ర సంస్థలు, వ్యవస్థలను నీరుగారుస్తోందని, అన్నింటిని కాషాయీకరణ చేస్తుందని, కార్పొరేట్లకు పూర్తి వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. ఎందరో మహానుభావులు పోరాడి తమ ప్రాణాలు సైతం అర్పించి సాధించుకున్న ఈ దేశ స్వాతంత్ర్యం నేడు ప్రమాదంలో పడిందన్నారు. దేశంలో ప్రస్తుతం అప్రకటిత నియంతృత్వం అమలు జరుగుతుందని అన్నారు. స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని గాడిన పెట్టడానికి, ఒక సుపరిపాలనా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడానికి ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మన దేశానికి తగ్గట్లుగా ఒక అద్భుతమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఇచ్చారని, అటు వంటి రాజ్యాంగాన్ని తాము అధికారంలోకి రాగానే మార్చివేస్తామని అంటున్నారని, పురాతన మనుస్మృతిని రాజ్యాంగంగా చేసే కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఇదే జరిగితే నష్టపోయేది అణగారిన ప్రజలేనని అన్నారు. ఈ బిజెపి పాలనను అంతమొందించకుంటే దేశం తీవ్రమైన మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని, వ్యక్తిగత స్వేచ్ఛ, మాట్లాడే, ప్రశ్నించే హక్కే లేకుండా పోతుందని అన్నారు. ఈ మేడే సందర్భంగా అందరం ఫాసిస్టు బిజెపి పాలనను అంతమొందించేందుకు కంకణం కట్టుకోవాలని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతాంగం గానీ, వ్యవసాయ కార్మికులు గానీ, సామాన్య ప్రజానీకం గానీ పెద్ద ఎత్తున ఆర్థిక దుస్థితికి గురవుతున్నారని అన్నారు. బిజెపి మత రాజకీయాలు, విభజన రాజకీయాల వలన మతోన్మాదం పెరిగి మహిళల మీద, మైనార్టీల మీద దాడులు పెరుగుతున్నాయన్నారు. ఇటీవల మధురై నగరంలో జరిగిన పార్టీ 24వ మహాసభలలో అంతర్జా...

## కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి

**: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ.-**

**నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు**

**టామ్‌కామ్, ఏటీసీ సేవలను వినియోగించాలి.-**

**ˇలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించిన మే డే వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మే డే వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు భావజాలానికి నిలయంగా ఉండి అనేక మంది నాయకులను అందించిందని తెలిపారు. తమ హక్కుల కోసం పోరాడటం కమ్యూనిస్టు భావజాలం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కార్మిక రంగంలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉన్నప్పటికీ, కార్మిక సంఘాలలో వారు చురుకుగా పాల్గొనడం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ కార్మిక చట్టాల ప్రకారం హక్కులు ఉంటాయని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత గత 80 ఏళ్లలో కార్మికుల జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని, పేదరికాన్ని తగ్గించడంలో విద్య కీలక పాత్ర పోషించిందన్నారు. కుల, మత, ఆర్థిక భేదాలు లేకుండా అనేక మంది విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. ప్రస్తుతం కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని, ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో కార్మికులకు మెరుగైన సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని విధానం కచ్చితంగా అమలు కావాలని, పని సమయం తర్వాత ఉద్యోగులను ఇబ్బంది పెట్టకూడదని, ఎవరి శ్రమనూ దోపిడీ చేయరాదని అన్నారు. ఇటీవలి కాలంలో మానవ శ్రమ విలువ తగ్గుతున్నదని, ఈ పరిస్థితి మారాలని సూచించారు. మనిషిని మనిషిగా గౌరవించినప్పుడు ప్రత్యేక కార్మిక చట్టాల అవసరం తగ్గుతుందని, “పని దైవం” అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలని చెప్పారు. కార్మిక సంక్షేమ పథకాలు కచ్చితంగా అమలు కావాలని, అనర్హులకు లబ్ధి అందకుండా చూడాలని, ప్రజల సొమ్మును సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. విదేశీ ఉపాధి కోసం టామ్‌కామ్ ద్వారా భాషా శిక్షణ, స్థానిక నిబంధనలు, అవసరమైన నైపుణ్యాలు అందించి, కార్మికులకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లా నిరుద్యోగ యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం నైపుణ్యాలు ఉన్నవారికి ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, ఆధునిక అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించేందుకు ఏటీసీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులు టామ్‌కామ్, ఏటీసీ, డీఈఈటీ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గత ఏడాదిలో కార్మిక శాఖ పలు కార్యక్రమాల ద్వారా 7,498 మంది కార్మికులకు రూ.35 కోట్లు 38 లక్షల విలువైన సహాయం అందించిందని వెల్లడించారు.అనంతరం 2025-26 సంవత్సరానికి సంబంధించిన కార్మిక శాఖ విజయాల పుస్తకాన్ని అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప కార్మిక శాఖ కమీషనర్ కె. విజయభాస్కర రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి యన్. మాధవి, సంబంధిత అధికారులు, వివిధ శాఖల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## - కార్మిక పక్షపాతి తెలుగుదేశం- అన్న ఎన్టీఆర్, చంద్రబాబు పాలనలో కార్మికులకు ఉజ్వల భవిష్యత్తు

**--- మే డే వేడుకల్లో పాల్గొన్న మందడపు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: కార్మికుల చమట విలువ తెలిసిన అన్న ఎన్టీఆర్ పార్టీ జెండా గుర్తులో చక్రం గుర్తు పెట్టి కార్మిక పక్షపాతి గా నిలిచారని సీనియర్ టీడీపీ నాయకులు మందడపు సుధాకర్ కొనియాడారు. మే డే సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్మిక సంఘం టీ.ఎన్ టి.యు.సీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం గాంధీ చౌక్ లో కార్మిక జెండాను మందడపు సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబు కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మందా వెంకట నారాయణ, కొండబాల కరుణాకర్, తాళ్లూరి శ్రీనివాసరావు, నరసింహారావు, డివిజన్ అధ్యక్షులు కనక్కయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయ వెనుక భాగాన్ని పరిశీలించిన మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయం వెనుక భాగంలో ఉన్న వాహనాల మరమ్మతుల షెడ్‌ను నగర మేయర్ పునుకొల్లు నీరజ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా షెడ్‌లో ఉన్న సదుపాయాలను ఆమె స్వయంగా పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరపాలక సంస్థకు చెందిన వాహనాలకు అవసరమైన పంచర్ పనులు, ఇంజిన్ ఆయిల్ మార్పు, వాహనాల వాషింగ్, గాలి నింపడం తదితర మరమ్మతు పనులు ఈ షెడ్‌లోనే నిర్వహిస్తున్నట్లు ఏఈ తేజ మేయర్‌కు వివరించారు.వాహనాల నిర్వహణ పనులు సకాలంలో చేపట్టి, నగరపాలక సంస్థ సేవలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులకు సూచించారు. క్రమంలో వారితోపాటు సహాయ కమిషనర్ అనిల్ కుమార్, డి ఈ ఈ ధరణి కుమార్ తదితరులు ఉన్నారు.

## చికాగో నగర వీధుల్లో కార్మికులు చిందించిన రక్తం వృధా కాలేదు

**- చికాగో పోరాట ఫలితమే నేడు కార్మికులు అనుభవిస్తున్న హక్కులు**

**- అణచివేతను ఎదిరించి, శ్రమశక్తి విలువను ప్రపంచానికి చాటి చెప్పిన రోజు మేడే**

**- మేడే వేడుకల్లో సిపిఐ ఏఐటియుసి నేతలు**

**- మధిర మండల వ్యాప్తంగా ఘనంగా 141వ మేడే వేడుకలు**



మధిర, నేటి శుభోదయ ::: శ్రామిక శక్తి విజయకేతనం ఎర్ర జెండా, వాడ వాడల రెపరెపలాడింది. 141 వ మే డే పండుగను పురస్కరించుకొని శుక్రవారం మధిర మండల వ్యాప్తంగా సిపిఐ, సిపిఐ అనుబంధ ఏఐటీయూసీ ఆధర్యంలో పార్టీ,ప్రజా సంఘాల శ్రేణులు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ముందుగా మండలంలోని దెందుకూరు గ్రామంలో అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు స్మారక స్థూపం వద్ద సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు జెండాను ఆవిష్కరించారు. మధిర పట్టణంలోని ఏఐటీయూసీ నాయకులు అమరజీవి వట్టి కొండి అనిల్ కుమార్ స్మారక స్థూపం వద్ద సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు, మధిర మున్సిపల్ కార్యాలయం ఏఐటీయూసీ స్థూపం వద్ద ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, అమరజీవి కామ్రేడ్ వాసిరెడ్డి వెంకటపతి స్మారక స్థూపం వద్ద రైతు సంఘం నేత పంగా శేషగిరిరావులు జెండాను ఆవిష్కరించారు.ఆర్టీసీ యూనియన్ ఆఫీస్,పోస్ట్ ఆఫీస్ సెంటర్,ఆటో యూనియన్ సెంటర్ తదితర చోట్ల ప్రజా సంఘాల నేతలు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభల్లో బెజవాడ రవిబాబు,పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు,పంగా శేషగిరిరావు మాట్లాడారు. ఎనిమిది గంటల పనిదినం కోసం చికాగో నగర వీధుల్లో కార్మికులు చిందించిన రక్తం వృధా కాలేదని,ఆ పోరాట ఫలితమే నేడు కార్మికులు అనుభవిస్తున్న హక్కులని వారు గుర్తు చేశారు. పెట్టుబడిదారీ వర్గాల అణచివేతను ఎదిరించి,శ్రమశక్తి విలువను ప్రపంచానికి చాటిచెప్పిన రోజు మేడే అని కొనియాడారు. 1886లో అమెరికాలోని చికాగోలో కార్మికులు చేసిన ఆందోళనలు ప్రపంచ చరిత్రనే మార్చివేశాయని, నాటి పోరాట స్ఫూర్తి నేటికీ శ్రామిక వర్గానికి దిశానిర్దేశం చేస్తోందని అన్నారు.ఆటో, తాపీ,మున్సిపల్,కార్మికుల నుండి,ఎండనక వాననక రెక్కలు ముక్కలు చేసుకునే వ్యవసాయ కూలీల వరకు అందరికీ మే డే ఒక ఆత్మగౌరవ ప్రతీక అని పేర్కొన్నారు. ప్రస్తుత తరుణంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, యజమానులకు కొమ్ముకాస్తోందని వారు విమర్శించారు.కష్టజీవుల హక్కులను కాలరాసే ఏ శక్తినైనా ఎర్రజెండా ముందు తలవంచాల్సిందేనని హెచ్చరించారు. కార్మికుల మధ్య చీలికలు తెచ్చే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి, సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,ఏఐటీసీ నాయకులు తలారి రమేష్,దయ, అన్నవరపు సత్యనారాయణ,ఊట్ల రామకృష్ణ,కొండూరి నాగేశ్వరరావు,నాయకర్, వి.రామారావు,కోటమ్మ,నాగేంద్రమ్మ, మున్సిపల్ కార్మిక నాయకులు సురేష్, రమేష్,ఆర్టీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలతో కలసి "మే డే" వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

**– కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వైరా మండలం, సిరిపురం గ్రామంలో హమాలీలతో కలిసి మే డే వేడుకల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మిక కుటుంబాలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తానను రెండు సార్లు ఖమ్మం ప్రజలు ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపిన సందర్భంలో కార్మికుల హక్కుల కోసం, సింగరేణి సమస్యలపై లోక్‌సభలో పలుమార్లు గళమెత్తినట్టు గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. కార్మికుల శ్రమతోనే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. ప్రతి కార్మికుడి కష్టం దేశ అభివృద్ధికి పునాది అని చెప్పారు. కార్మికులకు సముచిత వేతనాలు, భద్రతా చర్యలు కల్పించడం అత్యంత అవసరమన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావాలని, కార్మికుల కుటుంబాల అభ్యున్నతికి విద్య, ఆరోగ్య రంగాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్మిక సంఘాలు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో కూడా కార్మికుల అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి ప్రసాద్ రావు, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, నాయకులు కామినేని శ్రీనివాసరావు చుంచు విజయ్, అయోధ్య మేదరమెట్ల రాము, వెంకటయ్య, శ్రీనివాసరావుల తో పాటు గ్రామ పెద్దలు, కార్మిక సంఘాల ప్రతినిధులు, హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 141 వ మేడే వేడుకలు

**– కామంచికల్, రామన్నపేటలో అట్టహాసంగా వేడుకలు**




ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: మండలంలోని సిపిఐ గ్రామాలలో 141 వ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కామంచికల్లు, రామన్నపేటలో ఎర్రజెండాల రెపరెపల నడుమ వేడుకలను ఆ ప్రాంత సిపిఐ శాఖలు ఘనంగా నిర్వహించాయి. ఇది ఇలా ఉండగా పల్లెగూడెం గ్రామంలో గ్రానైట్స్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గోకినపల్లి రామ్మూర్తి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాటివారిగూడెం నుంచి ప్రారంభమైన ర్యాలీ కామంచికల్లు ముత్యాల గూడెం మీదుగా పూర్తయింది. ఈ ర్యాలీలో మహిళలు, యువకులు సిపిఐపార్టీ కార్యకర్తలు ఎర్రజెండాలు చేబూని అత్యంత ఉత్సవ పూరితంగా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. గూడూరు పాడులో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , ఆయా కూడలిలో పార్టీ సీనియర్ నాయకులు నువ్వుల వెంకటకృష్ణారావు వేములపల్లి రాధాకృష్ణ నువ్వుల మోహన్ రావు, కాలింగ్ మోహన్ రావు, చెరుకూరి ఉపాజి , గుండ్ర లక్ష్మి తో పాటు పలువురు నాయకులు పతాకఆవిష్కరణ లుకావించారు. ఈ వేడుక ఆద్యాంతం డీజే పాటలతో నృత్యాలతో అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమాల్లో జంగాల ఉపేందర్, గ్రామ శాఖ కార్యదర్శి షేక్ షాహిన్, సహాయ కార్యదర్శి దేవరపల్లి వెంకటకృష్ణ, మహిళా సమైక్య నాయకురాలు అనంతల శారద, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు గుండ్ర భరత్, దాసరి సత్యనారాయణ, సిపిఐ మండల నాయకులు పల్లె నరసింహారావు, సత్తి రేణుక, సత్తి రవి, తూము సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తోట దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఆకుల గాంధీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రముఖ వ్యాపారవేత్త, బీఆర్ఎస్ నాయకుడు తోట రామారావు-గోవిందమ్మ ఆదర్శ దంపతులకు శుక్రవారం పెళ్లి రోజు సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కార్పొరేటర్ రామారావు, ప్రస్తుత కార్పొరేటర్ గోవిందమ్మ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా గాంధీ వారిని కలిసి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు,మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం,ఆయన సతీమణి ప్రస్తుత కార్పొరేటర్ రమాదేవి తదితర ప్రముఖులు ఉన్నారు.

## జి.పి.ఎఫ్. చెల్లింపుల ప్రచారం వాస్తవం కాదు

**: ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ పెన్షనర్స్ అసోసియేషన్**

**(పిఆర్ పిఏ) జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు ( వై.వి.)**




ఖమ్మం, నేటి శుభోదయ ::: శుక్రవారం పిఆర్ టి యు టి ఎస్ భవన్ , ఖమ్మంలో జరిగిన పిఆర్ పిఏ జిల్లా అత్యవసర సమావేశంలో పిఆర్ పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు ( వై.వి.) మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ బకాయిలు చెల్లించినట్లు జరుగుతున్న ప్రచారంలో పూర్తి వాస్తవం లేదని పేర్కొన్నారు. అక్టోబర్ 2025 వరకు రిటైర్డ్ అయిన ఉద్యోగుల జి.పి.ఎఫ్. బకాయిలలో కేవలం ప్రభుత్వ మేనేజిమెంట్ లోని ఉపాద్యాయులకు మాత్రమే జమ చేశారని , జిల్లా పరిషత్ మేనేజిమెంట్ లోని ఉపాద్యాయులకు చెల్లిపులు జరగలేదని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ చేసి అక్టోబరు2025 లోపు ఫైనల్ పేమెంట్ ప్రతిపాదనలు సమర్పించినప్పటికి జిల్లా పరిషత్ మేనేజిమెంట్ లోని ఉపాద్యాయులకు చెల్లిపులు జరగలేదని పేర్కొన్నారు. వివక్షత చూపకుండా అందరికీ చెల్లిపులు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల మొత్తం ఏక మొత్తంలో విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల వెంకట నరసయ్య, జిల్లా కో కన్వీనర్ పి .కొండలరావు , రాజు లక్ష్మణరావు, కొత్త. శ్రీనివాసరావు, ఎం సీతారామయ్య, జి ఎస్ నారాయణ ,జి వీరయ్య ,వి .జగన్ మోహన్ రావు, బి. కోటేశ్వరరావు, కే. సైదయ్య, ఆర్ .సుమతి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల పునర్దన కోసం మే డే స్ఫూర్తితో పోరాటాలు

**మోదీ హయాంలో కొనసాగుతున్న కార్మిక నిర్బంధకాలం. సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్. మతం పేరుతో కార్మికులను విభజించి హక్కులను కాజేస్తున్న మోదీ. సిఐటియు సీనియర్ నాయకులు ఎంబీ నర్సారెడ్డి. సిఐటియు, సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి,మే 01,( నేటి శుభోదయ),కేంద్రంలో ఎన్డీఏ అధికారం చేపట్టాక కార్మిక చట్టాల స్థానంలో నాలుగు కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను మోదీ కాలరాశారని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ఆరోపించారు. మే డే స్ఫూర్తితో కార్మిక చట్టాల పునర్దన కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏ జె రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం 140 వ మే డే ఉత్సవాలను పట్టణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక చందద్రావు భవనంలో సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన జరిగిన కార్మిక సదస్సులో ఏజే రమేష్ పాల్గొని మాట్లాడారు. మేడే 140 సంవత్సరాల చరిత్రలో ఇంత నిర్బంధం ఎప్పుడు ఎవరు చూసి ఉండరని అన్నారు. చట్టాల స్థానంలో కోడ్లను తీసుకువచ్చి కార్మికులు స్వేచ్ఛగా కార్మిక దినోత్సవం కూడా చేసుకోకుండా మోడీ నిరంకుశంగా అడ్డుపడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లోనే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పయనిస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి కార్మికులతో 12 గంటల వెట్టి చాకిరి చేపిస్తున్నారని అన్నారు. చికాగో నగరంలో ఎనిమిది గంటల పని కోసం కార్మికులు తమ ప్రాణాలను అర్పించి సాధించుకున్నారని వారి స్ఫూర్తితోనే మేడే ఆనాడు ప్రారంభమైందని గుర్తు చేశారు. మరోసారి మే డే స్ఫూర్తితో నిరంకుశ మోడీ సర్కార్ కి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**మతం పేరుతో కార్మికులను విభజించి హక్కులను కాజేస్తున్న మోదీ.సిఐటియు**




**సీనియర్ నాయకులు ఏం బి నర్సారెడ్డి**

కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించకుండా మతం మత్తు జల్లి కార్మికులను మతం పేరుతో విభజించి కార్మికుల హక్కులను మోది కాజేస్తున్నారని నర్సారెడ్డి ధ్వజమెత్తారు. కార్పొరేట్ శక్తుల కోసమే ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని నీ తీసుకువచ్చారని ఆరోపించారు. కార్మిక సమస్యలపై ప్రశ్నించేందుకు యూనియన్ లేకుండా చేసి శ్రమ దోపిడీకి మోడీ పాల్పడుతున్నారని అన్నారు. మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వత్తాసుపలకటం దుర్మార్గమని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మోడీ తీసుకు వచ్చిన కోడ్లను అత్యంత వేగంగా అమలు చేస్తున్నారని అన్నారు. హక్కులను కోల్పోతే కార్మిక తిరుగుబాటు తప్పదని ఆ తిరుగుబాటులో మోడీతో పాటు ఆయనకు భజన పలుకుతున్న అన్ని బూర్జవ పార్టీలు కార్మిక ఆగ్రహానికి గురి అవ్వటం ఖాయమని నర్సారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గడ్డం స్వామి కొలగాని రమేష్ నకిరేకంటి నాగరాజు పారెల్లి సంతోష్ కుమార్ డి రామకృష్ణ లక్ష్మణ్ చంద్ర లీల శివకుమారి తదితరులు పాల్గొన్నారు. మే డే సందర్భంగా పట్టణంలోని అన్ని కార్మిక కూడళ్ల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణలను నిర్వహించారు ఆటో కార్మికులు పళ్ళ వర్తక సంఘం నాయకులు షాప్ ఎంప్లాయిస్ చిన్నపాటి లారీ ట్రాన్స్పోర్ట్ కార్మికులు ఇండస్ట్రియల్ కార్మికులు ముఠా సంగాల కార్యకర్తలు మేడే ర్యాలీలో భారీగా పాల్గొన్నారు.

**సిపిఐఎం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు**

సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ వ్యాప్తంగా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండే రాజుపేట లో జెండా ఆవిష్కరణ జరగగా అనంతరం ఎంపీ కాలనీ అశోక్ నగర్ కాలనీ కొత్త కాలనీ అయ్యప్ప కాలనీ భూపతి రావు కాలనీ ముదిరాజ్ వీధి రామాలయం సెంటర్ సుభాష్ నగర్ తదితర ప్రాంతాలలో సిపిఐ ఎం జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ అన్ని కార్మిక వాడలలో మేడే ఉత్సవాలను సిపిఎం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటాలలో ప్రజలు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మికులు బాగుంటేనే దేశం బాగుంటుందని కార్మికుల శ్రమతోనే దేశ పునాదులు నిర్మించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి కుంజా శ్రీను ఉస్తెల జ్యోతి జీవనజ్యోతి ధనకొండ రాఘవయ్య చుక్క మాధవరావు ఎస్ అజయ్ కుమార్ చాట్ల శ్రీనివాసరావు భూపేంద్ర అంబోజీరత్నం కనక శ్రీ శాఖ కార్యదర్శిలు గోవర్ధన ఝాన్సీ ఎర్రంశెట్టి పూర్ణిమ వేణు ధనమ్మ సీత సున్నం ప్రవీణ్ డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.




## ఉజ్వల భవిష్యత్తుకు 'బాల భరోసా' ఒక వరం

**జిల్లా కలెక్టర్ అంకిత్. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఘనంగా "బాల భరోస"కార్యక్రమం.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 01,( నేటి శుభోదయ),స్థానిక జిల్లా కేంద్రంలోని రామవరంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం లో జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి "బాల భరోస" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా, వారి ఎదుగుదలలో తలెత్తే లోపాలను తొలి దశలోనే గుర్తించి నివారించేందుకు 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బాల భరోసా' కార్యక్రమం జిల్లా మహిళా శిశు సంక్షేమం మరియు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గతవారం రోజులుగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ముఖ్యంగా సున్నా నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని, పిల్లల్లో ఉండే,న్యూరో డెవలప్‌మెంట్ (నాడీ వ్యవస్థ సంబంధిత) సమస్యలు,శారీరక ఎదుగుదల లోపాలు, మానసిక వికాసంలో ఆలస్యంవంటి అంశాలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వారికి మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని, దానికి అనుగుణంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయం తో పనిచేసి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలన్నారు . "బాల భరోస" కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సకాలంలో జోక్యం అని పిల్లలలో ఏవైనా లోపాలు ఉన్నట్లు గుర్తిస్తే, వెంటనే వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స ప్రారంభించి, ఆ సమస్య తీవ్రతరం కాకుండా చూడాలన్నారు. ప్రతి చిన్నారి శారీరక మరియు మానసిక స్థితిని నిశితంగా పరిశీలించి, అవసరమైన వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించడం. చిన్నారులు ఆరోగ్యంగా, సంతోషంగా పెరిగేలా చూడటమే కాకుండా,




వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు. అదేవిధంగా జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 2061 కేంద్రాలలో నమోదైన సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు అంగన్వాడి కేంద్రాలలో నమోదైన పిల్లలను ఆర్బిఎస్కే టీముల ద్వారా ముందస్తు అనారోగ్య గుర్తింపులో భాగంగా న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం ద్వారా జిల్లాలో ఉన్న 60,000 మంది చిన్నారులను 42 ప్రశ్నల ద్వారా ఆన్లైన్ పోర్టర్లలో వివరాలను నమోదు చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా పిల్లల అభివృద్ధిలో వెనకడుగు, న్యూరో డెవలప్మెంట్ మరియు శారీరక లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి శుక్రవారం జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక పర్యవేక్షణ తో కూడిన పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఈ ఒక్క అవకాశాన్ని సద్వినియోగం ఈరోజు మాత్రమే చేసుకోకుండా సూచించిన తేదీలలో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని, అంగనవాడి టీచర్లను సకాలంలో జోక్యం చేసుకొని స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రాలలో చికిత్స అందించి పిల్లల సంపూర్ణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు, ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ,సంతోషంగా , సురక్షితమైన భవిష్యత్తును నిర్మించే బాధ్యత మన అందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ 0 నుండి 05 సంవత్సరాల పిల్లలు అందిస్తున్న సేవలను మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని సిబ్బందిని అడిగి తెలుసుకుని మెరుగైన సేవలు అందించాలని, మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని ప్రతి విభాగాన్ని పరిశీలించి సూచనలు జారీ చేయడం జరిగింది. తదుపరి "బేటి బచావో" కార్యక్రమంలో భాగంగా "భేటీ జన్మోత్సవ్"నిర్వహించి నెలలోపు జన్మించిన ఆడపిల్లలకు బేటి జన్మోత్సవ్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ ప్రతాప్,డాక్టర్ వినోద్, నాగభూషణం, పీడియాట్రిషన్ డాక్టర్లు, జిల్లా స్థాయి ఆర్బిఎస్కే సిబ్బంది, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా సమన్వయకర్త పి. సంపత్, సిడిపివోలు లక్ష్మీ ప్రసన్న, వెంకటరమణ, సూపర్వైజర్లు ,అంగనవాడి లిసిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## మేడే స్ఫూర్తితో ముందుకు సాగండి

**– టి ఆర్ వి కె ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు గుండాల కృష్ణ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: కార్మికులు వారి స మస్యల పరిష్కారానికి మేడే స్ఫూర్తి తో ముందుకు సాగాలని టి ఆర్ వి కె ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు గుండాల కృష్ణ పిలుపు నిచ్చారు. మేడే సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో స్థానిక మమతా హాస్పటల్ రోడ్ లోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిర్వహించిన మేడే వేడుకలకు ఆయన అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భం గా సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సభలో కృష్ణ మాట్లాడుతూ కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో కష్టపడి అన్ని దేశాలలో లక్షలాదిగా కార్మికులు ఉద్యమాలు చేసి సాధించుకున్నది మేడే అని తెలిపారు. అనేక రంగాల్లో కార్మికులు తన చమటను చిందించి పని చేస్తున్నారని దేశం,రాష్ట్ర, మానవ ప్రగతికి కార్మికులు ఎంతో ముఖ్యమని కార్మికులు పనిచేయటం ఆపేస్తే మొత్తం ప్రపంచం స్తంభిస్తుందని అన్నారు. కార్మికుల త్యాగాలు, వాళ్ళ కష్టాన్ని యావత్ సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కెసిఆర్ పదేళ్ల పాలనలో కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు కు శ్రీకారం చుట్టారని తెలిపారు. కార్మికుల వెల్ఫేర్ బోర్డు ద్వారా అనేక విధాలుగా ఆదుకున్నారన్నారు. కార్మికుడు పొరపాటున చనిపోతే, గాయపడితే పిల్లల చదువు, పెళ్లిళ్లకి ఆ వెల్ఫేర్ బోర్డు ద్వారా సహాయం అందించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రామికులు, కష్టజీవుల కష్టాలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు అని ఆరోపించారు పేదవాళ్ల గురించి పట్టించుకునే ప్రభుత్వం కాదు అని ఏద్దేవా చేశారు. కార్మికుల పక్షాన నిలవాల్సిన అవసరం ఉంది కార్మికుల పక్షాన అండగా ఉండేందుకు బీఆర్టియు సిద్ధంగా ఉండాలి.కార్మికుల ఉసూరు తీసేలా వున్న నాలుగు లేబర్ కోడ్ లో రద్దు చేసేలా కార్మికులు వారి గళం విప్పాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యూ.శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కే.షరీఫ్ మియా,డివిజన్ నాయకులు గుడిసె రమేష్,కందగట్ల నాగేశ్వర రావు, హనుమంత రావు,వర ప్రసాద్,ఆనంద రావు,వీరబాబు,రవి,శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం లో గాయపడిన బీఆర్ఎస్ నేత కు మాజీ ఎంపీ నామ పరామర్శ



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా ప్రజల కోసమైనా తనను నమ్ముకున్న వారి కోసమైన ఎప్పుడు ముందు వుండే బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పార్టీలో ఒక నాయకుడు గాని కార్యకర్త గాని ఆపద వస్తే ఏ విధంగా స్పందిస్తారో అనే విషయం ఈ ఘటనతో మరోసారి స్పష్టమైంది. బీఆర్ఎస్ నాయకులు, తల్లాడ మండలం ముద్దనూరు వాస్తవ్యులు అంబేద్కర్ ఇటీవల బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఖమ్మం నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ నామ శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి ఐసీయూలో ఉన్న అంబేద్కర్‌ను పరామర్శించారు. ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకొని వైద్యులతో మాట్లాడారు. అంబేద్కర్‌కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ తోట లక్ష్మణ్‌కు సూచించారు. అవసరమైతే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అంబేద్కర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. నామ వెంట నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, చుంచు విజయ్, యువజన నాయకుడు షారుఖ్ తదితరులు ఉన్నారు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలి

**– ఎస్టీయూ టియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఎస్టీయూ టియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ అన్నారు. స్థానిక ఎస్టీయూ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే పీఆర్సీ సిఫార్సులను అమలు చేస్తామని ఇచ్చిన మాట తప్పడం సరికాదన్నారు. పెండింగ్ బిల్లులను తక్షణమే ఏక మొత్తంలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయి పడిన ఐదు డిఎ లను వెంటనే విడుదల చేయాలని, నూతన ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రాలలో ఎంప్లాయీస్ జెఎసి ఆధ్వర్యంలో మే 5 న నిర్వహించే నిరాహార దీక్ష లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ, యు ఆర్ ఎస్ టీచర్లకు బేసిక్ పే అమలు చేయాలని, సమ్మె కాలపు వేతనాలు ఇవ్వాలని పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కత్తి నరసింహారెడ్డి, యం. పర్వత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ కరామత్ అలీ, ఆర్థిక కార్యదర్శి శ్రీధర్,సైద,నరేందర్,రాము, జగదీష్, వెంకటేశ్వర్లు,వనజ కుమారి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధనకై ఉద్యమించాలి




:పుస్తకాల నర్సింగ్ రావు పిలుపు రాజేంద్రనగర్,మే1(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ మండల కేంద్రంలో ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి సలీం సయ్యద్ కాజా అధ్యక్షతన జరిగిన మే డే సంబరాలకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర సభ్యులు పుస్తకాన్ని నర్సింగ్ రావు విచ్చేశారు.ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం వ్యవస్థ పై ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర సభ్యులు పుస్తకాన్ని నర్సింగ్ రావు పిలుపునిచ్చారు.రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఏఆర్ దేవరాజ్ పవన్,రాజేంద్రనగర్ చౌరస్తా,చింతల్ మెట్,ఎర్రబోడ,మైలార్ దేవరపల్లి తదితర ప్రాంతాల్లో 141వ మే డే ఉత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నో ఉద్యమాలు త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను నేడు ప్రపంచీకరణ చేతుల్లో కీలుబొమ్మగా మారిన ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని వాటి రక్షణ కోసం జరిగే పోరాటంలో కార్మికులంతా ఎర్రజెండా నీడలో ప్రభుత్వాలపై తెగించి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.సరిగ్గా 140 సంవత్సరాల క్రితం సాధించిన ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసే పన్నెండు గంటల పని విధానాన్ని తీసుకొచ్చే కుట్ర కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు జే ఆనంద్ గౌడ్,గండిపేట్ స్వామి మండల సహాయ కార్యదర్శి జె.విజయ ఆనంద్ గౌడ్,మండల కార్యాలయం కార్యదర్శి జి సత్యం,భారత జాతీయ మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు మునేశ్వరి,సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు సిహెచ్ నర్సిరెడ్డి,జె సదానంద గౌడ్,పాండు,సాబీర్ అలీ,కృష్ణ,శాంతమ్మ,పుష్ప, వాణి,మౌనిక,జ్యోతి,బుజ్జి,జిలాని,దర్శనాల శ్రీనివాస్,దర్శనాల జంగయ్య, దర్శనాల రాజయ్య,శంకర్ చారి,అఖిల భారత యువజన సమైక్య మండల నాయకులు రాణి,నవీన్ కుమార్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

### మే10న హైదరాబాద్ రానున్న ప్రధాని నరేంద్ర మోడీ విజయవంతం చేయండి:బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి విజయలక్ష్మి




రాజేంద్రనగర్,మే01(నేటి శుభోదయ):భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్,మైలార్దేవ్ పల్లి 2 అధ్యక్షులు వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో మే10న రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ కు విచ్చేస్తున్న సందర్భంగా జరగబోయే భారీ సభకు ఏర్పాట్ల సన్నాహక సమావేశం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి విజయలక్ష్మి రావడం జరుగుతుంది.విజయలక్ష్మి మాట్లాడుతూ..బహిరంగ సభకి రాజేంద్రనగర్ డివిజన్ నుంచి 600 మంది కార్యకర్తలు,నాయకులు మోడీ అభిమానులు రావాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ యాదవ్,గోల్కొండ జిల్లా ఇంచార్జ్ వైస్ శ్రీధర్,జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్,బొక్క బాల్ రెడ్డి,సోల్కర్ రెడ్డి,కోరిని సదానంద్,జోగు రవి,కోరని క్రాంతి,బాబురావు,వాసు,రవి,బాలకృష్ణ,శతజ్ఞ,యాదయ్య,డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,రజనీకాంత్ గుప్తా,సరిత రెడ్డి,అంబికా,కవిత,రవి,వేణుగోపాల్,యాదయ్యరమాకాంత్,గోపాల్ ముదిరాజ్,జంగయ్య, జ్ఞానేశ్వర్,రఘు మా రెడ్డి,విజయ్ యాదవ్,రాజా రెడ్డి,షేక్ బాషా,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో నూతన పోరాటాలకు సిద్ధం కావాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**చికాగో వీరుల త్యాగఫలం కార్మిక వర్గానికి దిక్సూచి**

**సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా 141వ మేడే..723 కేంద్రాల్లో ఎర్రజెండా రెపరెపలు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 01,( నేటి శుభోదయ),చికాగో వీరుల త్యాగఫలం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచి అని, నాడు ఎనిమిది గంటల పనిదినం కోసం ప్రాణాలర్పించిన వారి స్ఫూర్తితో హక్కుల రక్షణకు సమరశీల పోరాటాలు సాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం 141వ మేడే ఉత్సవాలు శుక్రవారం సిపిఐ, ఏఐటీయూసీ, అనుబంధ ప్రజా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ప్రధాన కూడళ్లు, హమాలీ అడ్డలు, ఆటో స్టాండ్‌లు, భవన నిర్మాణ కార్మిక క్షేత్రాలు, యూనియన్, పార్టీ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సాబీర్ పాషా ఎర్రజెండాను ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోస్టాఫీసు సెంటర్లో నిర్వహించిన భారీ ప్రదర్శన నిర్వహించారు. జెండావిష్కరణల అనంతరం జరిగిన సభల్లో సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్రంలోని పాలకులు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మిక చట్టాలను నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చి కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం దేశ ప్రయోజనాలకు విఘాతమని, ఈ దుర్మార్గపు విధానాలపై కార్మికులు ఐక్యంగా పోరాడాలని కోరారు. మేడే స్ఫూర్తితో అన్యాయమైన విధానాలను ఎదిరించి, పని భద్రత, కనీస వేతనాల సాధన కోసం మరో పోరాట దశకు కార్మిక వర్గం సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా వ్యాపితంగా 723 కేంద్రాల్లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించి చికాగో అమరవీరుల త్యాగాలు గుర్తుచేసుకున్నామని, కార్మికవర్గ పోరాటాలకు ఈ ఉత్సవాలు దోహద పడతాయన్నారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, ఎస్ కె ఫహీమ్, కె రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, రాంచందర్, పొలమూరి శ్రీనివాస్, భాగం మాధవరావు, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, ధనలక్ష్మి, కూరపాటి సుధాకర్, ధర్మరాజు, జహీర్, షాహీన్, మద్దాల హరిత, దాసరి శ్రీనివాస్, అస్మత్, ఏ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కు కేసీఆర్ ని ముఖ్యమంత్రి చేసేవరకు విశ్రమించేది లేదు

**– కేసీఆర్ ఉప్పు తిని తప్పుగా మాట్లాడేవారిని ఈసారి అసెంబ్లీ గేట్ తాకనివ్వం**

**: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ ను ముఖ్యమంత్రిని చేసే వరకు విశ్రమించేది లేదు అని తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలం లక్ష్మి నగరం నందు భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు.అజయ్ కుమార్ మాట్లాడుతూ గిరిజనులకు లక్షన్నర ఎకరాలు పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు.సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ కల ఎంతో శ్రమించి ఆ ప్రాజెక్ట్ పూర్తి చేసే క్రమంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ళే ప్రాజెక్ట్ కట్టినట్లుగా మోటార్లు ఆన్ చేసి నెత్తిన నీళ్లు చల్లుకున్నారు. ఇప్పుడు వేల కోట్ల రూపాయలు వెచ్చించి కమీషన్లు దండుకొని ఎవరి దారి వారిదే అన్నట్లు వ్యవరిస్తున్నారు. రైతులకు 24 గంటలు కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్ ది. ఎన్నో కష్టాలు భరించి పంటలు పండిస్తే కొనే దిక్కు లేకుండా పోయింది. మనిషిని మనిషి ముట్టుకునే పరిస్థితి లేని కరోనా సమయంలో కూడా ప్రతి గింజ కొనుగోలు చేసిన చరిత్ర కేసీఆర్ ది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం కొనుగోలు కేంద్రాలు కూడా తెరవట్లేదు.షాపుల్లో లేని యూరియా యాపుల్లో ఎక్కడి నుంచి వస్తుందని అవహేళన చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చలేక కేసీఆర్ మీద నిందలు వేస్తూ కాలం వెళ్ళబుచ్చుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు బందుకు రాం, రాం, దళిత బందు జై బీమ్ అని ఆనాడే కేసీఆర్ చెప్పారు. నాట్లకు నాట్లకి మధ్యలో వచ్చే రైతు భరోసా ఇప్పుడు ఓట్లకు ఓట్లకి మధ్యలో వేస్తున్నారని దుయ్యబట్టారు.తెలంగాణాకు మళ్ళీ మంచి రోజులు రావాలంటే మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యే వరకు కార్యకర్తలు అందరు కష్టపడి అత్యధిక స్థానాలు గెలిపించు కోవాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, సీనియర్ నాయకులు మానే రామకృష్ణ,రావులపల్లి రాంప్రసాద్, శ్రీనివాస రాజు,ప్రమోద్ కుమార్,మాజీ ఎంపిపి రేసు లక్ష్మి,మండల నాయకులు కణితి రాముడు,దొడ్డి తాతారావు, గంపా రాంబాబు,వెంకటయ్య, పూర్ణయ్య,పూర్ణ చందర్ రావు,సునీల్, సీతారామారావు, పవన్, జానీ పాషా, మల్లేశ్వరరావు, సీతామహాలక్ష్మి, సౌజన్య,లక్ష్మి,సతీష్, మహేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై

**అమెరికా యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం**

**-- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడాలని అరబ్ దేశాల్లో ఆయిల్ కంపెనీలపై ఆధిపత్యం కోసం అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పై చేస్తున్న యుద్ధానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటాల నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు.శుక్రవారం ఖమ్మం నగరంలోని 140 మేడే సందర్భంగా కైకొండయిగూడెం బల్లేపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో మేడే జెండాలు ఆవిష్కరించుకొని ఎన్టీఆర్ సర్కిల్లో రంగారావు చే జెండా ఆవిష్కరణ చేసి అనంతరం సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి రంగారావు పాల్గొని మాట్లాడుతూ చికాగో అమరవీరులు చిందించిన రక్తంతో తడిసిన ఎర్రజెండే మేడే జెండా 8 గంటల పని దినం అమలు చేయాలని, పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని, పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కావాలని, పెట్టుబడిదారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజే మే డే అని అన్నారు.ప్రపంచంలో తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి అమెరికా సామ్రాజ్యవాదం అరబు దేశాలలో ఆయిల్ పై ఆధిపత్యం చలాయించడానికి ఇజ్రాయిల్ని ఉపయోగించుకొని ఇరాన్ పై దాడి చేయడం దుర్మార్గమైనదని ఈ యుద్ధం వల్ల భారతదేశంలో ఉన్నటువంటి పేదవాళ్లకు కార్మిక వర్గానికి నష్టాలు ఏర్పడుతున్నాయని దేశంలో అనేక మందిని నిరుద్యోగులుగా తయారు చేస్తున్నటువంటి స్థితి నేడు ఉన్నదని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాల నిర్వహించాలని వారు పిలుపునివ్వడం జరిగింది. టియుసి ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి జి రామయ్య పాల్గొని మాట్లాడుతూ 1886 సంవత్సరంలో మే 1న శ్రామిక వర్గ,కార్మిక వర్గ పోరాట దినంగా పాటించాలని నిర్ణయించారన్నారు. కార్మికుల త్యాగంతో, రక్త తర్పణతో ఎరుపెక్కిన జెండానే సుత్తి కొడవలి జెండా,కార్మిక జెండా అన్నారు. ఆ పోరాట ఫలితమే ప్రపంచ వ్యాప్తంగా నేడు ఎనిమిది గంటల పని దినం అమలవుతున్నది అన్నారు. మే డే స్ఫూర్తి కి భిన్నంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి, రక్తతర్పణతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చిందన్నారు. మేడే పోరాట స్ఫూర్తితో నేడు కార్మిక వర్గంపై పెరుగుతున్న పనిభారానికి, పనిగంటల పెంపుకి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.అనంతరం అమరయ్య హోటల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు కార్మికులు ఎర్రజెండాలు చేత పట్టుకొని భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ప్రదర్శనలో నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి అమెరికా యుద్ధోన్మాదాం నశించాలి సమాన పనికి సమాన వేతన ఇవ్వాలని నినాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు ) రాష్ట్ర కార్యదర్శి శిరోమణి, సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం నగర కార్యదర్శి శోభ, పి వై ఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి భరత్, పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,టి యు సి ఐ ఖమ్మం నగర కార్యదర్శి కే శ్రీనివాస్, నాయకులు పేరబోయిన వెంకన్న, బొమ్మకంటి రమేష్ ,జలగం రాంబాబు, శ్రీను, చంద్రయ్య, గొడుగు రాంబాబు, యాకూబ్ , కృష్ణ దాసు, తిరుపయ్య, రామరాజు, శోభన్ , సైదులు, నాగరాజు, ఆనందరావు, ప్రసాదు , పాక లింగయ్య, వెంకన్న, అర్జున్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, జిల్లా నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు

**: మిల్లు కార్మికులకు నివాస స్థలాలు, మరియు భవన్ నిర్మించి ఇవ్వాలి.--ఆజంజాహి మిల్లు యూనియన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్ డిమాండ్.**



వరంగల్ ప్రతినిధి : మే 01 ( వేటి శుభోదయ)ప్రతి రంగాలలో పనిచేసే మనిషికి ఇచ్చే అతిపెద్ద గౌరవం 'మర్యాద' , 'సమాన హక్కులు'. కష్టపడే తత్వం ఉన్నవాడికి ఎప్పుడూ ఓటమి ఉండదని "వరంగల్ ఆజంజాహి మిల్లు మాడిఫైడ్ వాలంటరీ రిటైర్డ్ స్కీం 2002 యూనియన్ కార్మిక అధ్యక్షుడు కొమ్ముల సందీప్ అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ లక్ష్మీపురం నందు శుక్రవారం మేడే 140వ ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా వరంగల్ ఆజంజాహి మిల్లు మాడిఫైడ్ వాలంటరీ రిటైర్డ్ స్కీం 2002 యూనియన్ కార్మికులు లక్ష్మీపురం కార్మిక భవనంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఆజంజాహి మిల్లు మాడిఫైడ్ వాలంటరీ రిటైర్డ్ స్కీం 2002 యూనియన్ నూతన అధ్యక్షులుగా కొమ్ముల సందీప్, ప్రధాన కార్యదర్శిగా బాస్కుల హరినారాయణ, ఉపాధ్యక్షులుగా, యశోద సూర్య భాను,ఆరేళ్ల బిక్షపతి, కంపెల్లి ప్రవీణ్,పసుల దాస్,మార్కండేయ,సహాయ కార్యదర్శులుగా అంకాల వీరస్వామి,నల్లగొండ సుధాకర్, కోశాధికారిగా గద్దల శ్యామ్, కలకోట్ల యాదగిరి లను ఎన్నుకున్నారు. అనంతరం మేడే కార్మికుల దినోత్సవం నేపథ్యంలో ఉపాధ్యక్షులు సీనియర్ సిటిజన్ కార్మికుడు, కుసుమ సమ్మయ్య మేడే కార్మికుల జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొమ్ముల సందీప్ మాట్లాడుతూ..ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పో రాడి చివరకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గం టలు విశ్రాంతి,అన్న పద్ధతిని కార్మికులు సాధించుకున్నారు.

### కార్మికుల ఇళ్ల స్థలాల కొరకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలి

గత కొన్ని ఏళ్ళుగా తాము జీవించే హక్కు కోసం,పోరాడుతున్న కార్మికుల తమ నివాస స్థలాలు మరియు భవనం కొరకు 23 ఏళ్లుగా ఉద్యమాలు చేస్తూనే ఉన్నామని సందీప్ గుర్తు చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా మా యొక్క జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆజంజాహి మిల్లు కార్మిక సంఘం భవనం నేలమట్టమైంది. మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచిన భవనం కబ్జాదారుల కన్నుల్లో పడి కానరాకుండా పోయింది. కబ్జా కోసం కొన్నేండ్లుగా ఓ వ్యాపారి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకున్న కార్మిక సంఘాలు ఇప్పుడు అధికార పార్టీ బలాన్ని ఎదుర్కొనలేక పోయాం. ఏడున్నర దశాబ్దాల కాలం నాటి చరిత్ర, వరంగల్ ఉమ్మడి జిల్లాతోపాటు వేల మందికి ఉపాధి కల్పించిన అజంజాహి మిల్లు కార్మికుల కోసం ఏడున్నర దశాబ్దాల క్రితం కార్మిక సంఘం భవనాన్ని కట్టుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వాల నిర్వాకంతో అజంజాహి మిల్లు మూత పడి కార్మికుల ఉపాధి పోయింది. సమైక్య రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో అజంజాహి మిల్లు స్థలంలో ఓ ప్రైవేటు సంస్థ విల్లాలు నిర్మించింది. కార్మికుల క్వార్టర్స్ భూమిని 'ఓ సిటీ' పేరుతో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా)అమ్ముకున్నది. వరంగల్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన అజంజాహి మిల్లు ఆనవాళ్లలో కార్మిక సంఘం భవనం ఒక్కటే మిగిలింది. ఇప్పుడు దానిని కూడా నేలమట్టం చేయడంతో అజంజాహి ఆనవాళ్లు లేకుండా పోయాయని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇళ్ల స్థలాల కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం కార్మికులకు ఇండ్ల స్థలాలు మరియు కార్మికుల భవనం నిర్మించాలని ఈ మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్మికులైన మేము కోరుతున్నామని సందీప్ తెలిపారు.

## నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీస్సులు

**బొగ్గుల భాస్కర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ**



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మధిర రూరల్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొగ్గుల భాస్కర్ రెడ్డి కుమార్తె ఇందు రెడ్డి వివాహం, తల్లాడ మండలం ముదునూరు వాస్తవ్యులు యరమల శ్రీనివాసరెడ్డి కుమారుడు రమేష్ రెడ్డితో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు తో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి దంపతులకు నూతన వస్త్రాలు బహూకరించారు. అలాగే అంతకు ముందు ఖమ్మం ఖానాపురం, బాలాజీ నగర్ వాస్తవ్యులు యల్లంపల్లి హనుమంతరావు సోదరుని కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఖమ్మం ద్వారకా నగర్ వాస్తవ్యులు కామినేని రవి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, నాయకులు మోరంపూడి ప్రసాదరావు, మధిర మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతుల వెంకటేశ్వరరావు, మాజీ సహకార సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్, నాయకులు చుంచు విజయ్, తాళ్లూరి శ్రీనివాసరావు, జాలిముడి గ్రామ సర్పంచ్ శీలం కోటీశ్వరి, శీలం కృష్ణారెడ్డి, కటికల సత్యనారాయణ రెడ్డి, రేగళ్ల కృష్ణ ప్రసాద్, అబ్బూరి రామన్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

## సభావత్ నరేష్ గృహానికి వచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ మే 01 నేటి శుభోదయ :వికారాబాద్ జిల్లా ధరూర్ మండలం గురుధోట్ల ఊరెంట తండాకు చెందిన సభావత్ నరేష్ గృహానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచ్చేసి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు స్పీకర్‌కు ఘన స్వాగతం పలికారు. సంప్రదాయ పద్ధతిలో స్వాగతం అందుకొని స్పీకర్ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులు, గృహ నిర్మాణం, రహదారులు, తాగునీరు, విద్యా సదుపాయాలు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సొంత ఇంటి కల నెరవేర్చే దిశగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. ప్రజలతో నేరుగా కలుసుకోవడం ద్వారా వారి అవసరాలు తెలుసుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్పీకర్ గ్రామానికి విచ్చేయడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# దేవ్జీ అతని అనుచరుల 'నవ్య-ప్రచండ మార్గాన్ని' బట్టబయలు చేయండి

**మార్క్సిజం, లెనినిజం-మావోయిజం ఎర్ర జెండాను సగర్వంగా ఎత్తిపట్టండి.- అవకాశవాద, రద్దువాద, సవరణవాద శక్తులన్నింటినీ పాతిపెట్టండి : భారత కమ్యూనిస్టు పార్టీ( మావోయి స్టు) ఉత్తర తాల్ మెల్ కమిటీ**

హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాజకీయ అధికారం కోసం ఒకదానితో ఒకటి పోటీపడే రెండు సమాంతర రాజకీయ పంథాలు ఉంటాయని చరిత్ర మనకు బోధిస్తుంది. ఒక పంథాను కామ్రేడ్ మార్క్స్, కామ్రేడ్ లెనిన్, కామ్రేడ్ స్టాలిన్, కామ్రేడ్ మావో, కామ్రేడ్ చారు మజుందార్, కామ్రేడ్ కన్హాయ్ ఛటర్జీ, కామ్రేడ్ బసవరాజు, కామ్రేడ్ రాజు, కామ్రేడ్ కోసా, కామ్రేడ్ హిద్మా వంటి కమ్యూనిస్టు విప్లవకారులు రూపొందించగా... మరొక పంథాను బెర్న్‌స్టైయిన్, కౌట్స్కీ, లిన్ బియావో, ప్రచండ, దేవ్జీ, వేణుగోపాల్, కోబాద్, బల్‌రాజ్, ప్రశాంత్ రాహి వంటి ద్రోహులు రూపొందిస్తున్నారు. ఈ రెండవ పంథాను అనుసరించే వారు అవకాశవాద శత్రు ఏజెంట్లు; వీరు శ్రామికవర్గ రాజకీయ పంథాను బలహీనపరచడానికి, తదనంతరం దానిని పూర్తిగా తుడిచిపెట్టడానికి దానిపై దాడి చేస్తున్నారు. అంతేకాకుండా, ఈ అవకాశవాద సవరణవాద శక్తులకు వ్యతిరేకంగా సాగే పోరాట క్రమంలో మాత్రమే సరైన రాజకీయ పంథా ఆవిర్భవిస్తుందని కూడా మనం అర్థం చేసుకోవాలి. ఈ పోరాటంలో అగ్రభాగాన నిలిచినందుకు, కామ్రేడ్ మార్క్స్, కామ్రేడ్ లెనిన్ మరియు కామ్రేడ్ మావో పక్షాన నిలిచినందుకు మేము గర్విస్తున్నాము. ఆపదలో ఆదుకునేవాడే నిజమైన మిత్రుడు. దేవ్జీ, వేణుగోపాల్ అలియాస్ సోను, కోబాద్, బల్‌రాజ్ వంటి భారత విప్లవ ద్రోహులు ప్రజల మిత్రులు కాదని, విప్లవకారుల ముసుగులో ఉన్న శత్రు ఏజెంట్లు మాత్రమేనని ప్రపంచవ్యాప్తంగా ఉన్న విప్లవ శక్తులకు స్పష్టమైంది. పాలకవర్గం, వారి ఏజెంట్లు మరియు అవకాశవాద-రద్దువాద-సవరణవాద శక్తులు సృష్టించిన అడ్డంకులన్నింటి మధ్య కూడా, మా పార్టీ 'తొమ్మిదవ మహాసభ - ఐక్యతా మహాసభ' రాజకీయ పంథాను అమలు చేసే దిశగా ముందుకు సాగుతోంది. మా పార్టీ యొక్క 'భారత విప్లవ వ్యూహం మరియు ఎత్తుగడలు' అనే పత్రంలో ఇలా పేర్కొనబడింది: "మనలాంటి దేశంలో, విప్లవం ఆరంభం నుంచే ప్రధానంగా సాయుధ పోరాట రూపంలోనే సాగుతుంది. నూతన ప్రజాస్వామ్య విప్లవ ప్రస్థానం అంతటా సాయుధ పోరాటం లేదా యుద్ధమే ప్రధాన పోరాట రూపంగాను, సైన్యమే ప్రధాన సంఘటన రూపంగాను ఉంటుంది. ప్రజల సాయుధ దళాల మద్దతు లేకుండా ప్రజలను సంఘటితం చేసే పని గానీ, ప్రజా పోరాటాలను నిర్మించే పని గానీ విజయవంతంగా సాగదు. గెరిల్లా యుద్ధాన్ని విస్తరించి, అభివృద్ధి చేయడం ద్వారా మాత్రమే పార్టీ ప్రజా పోరాటాల విజయాలను సుస్థిరం చేయగలదు, తద్వారా ప్రత్యామ్నాయ ప్రజారాజకీయ శక్తికి పునాది వేయగలుగుతుంది..." దీనిని సాధించడానికి, మా పార్టీ ఆరంభం నుంచే సాయుధంగా మరియు అజ్ఞాతంగా ఉంటుంది.

మా పార్టీ ఈ రాజకీయ అవగాహనను దృఢంగా సమర్థిస్తుంది మరియు నూతన ప్రజాస్వామ్య విప్లవ కార్యాన్ని సాధించడానికి నిశ్చయించుకుంది. 2007లో ప్రపంచ కార్మికవర్గ శక్తుల ముందు మేము చేసిన వాగ్దానాలకు దృఢంగా కట్టుబడి ఉన్నాము. ఈ రోజు మనం చాలా బలహీనంగా ఉండవచ్చు, కానీ మన బలహీనత వ్యూహాత్మకమైనది కాదు. వ్యూహాత్మకంగా మనం సరైన రాజకీయ మార్గంలోనే ఉన్నాము. అందువల్ల, ఈ దేశ ప్రపంచ ప్రజలను అణచివేస్తున్న మూడు పెద్ద పర్వతాలను (సామ్రాజ్యవాదం, దళారీ బ్యూరోక్రాటిక్ పెట్టుబడిదారీ విధానం మరియు భూస్వామ్య విధానం) కూల్చివేయడానికి మనం తప్పకుండా తిరగబడతామని విజ్ఞాన శాస్త్ర సూత్రం వివరిస్తుంది.విప్లవ ఉద్యమంలోని అవకాశవాద, నిర్మూలనవాద, సవరణవాద శక్తులకు వ్యతిరేకంగా మా కమిటీ చేపట్టిన ప్రచారానికి కొనసాగింపుగా, దేవ్‌జీ లొంగిపోవడం చుట్టూ నెలకొన్న గందరగోళంపై మా అవగాహనను తెలియజేస్తున్నాము. దేవ్‌జీ మా పార్టీ యొక్క సీసీ-పీబీ సభ్యుడు, కానీ ఇప్పుడు ఆయన శత్రు సైన్యాల ముందు లొంగిపోయినందున, ఆయనకు మా పార్టీతో ఎక్కడా సంబంధం లేదు. నిజానికి, ఆయనను భారత విప్లవానికి, ప్రపంచ కార్మికవర్గానికి ద్రోహి అని పిలవడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఒక ప్రముఖ ఆంగ్ల వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో, తాను ఇప్పటికీ మార్క్సిజం-లెనినిజం-మావోయిజంను సమర్థిస్తున్నానని, పార్టీ రాజకీయ లక్ష్యాలను సాధించడానికి చట్టబద్ధమైన మార్గాల ద్వారా పనిచేస్తానని ఆయన చెప్పారు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఆయన సోను ఒక దేశద్రోహి అని కూడా అన్నారు. పార్టీని బహిరంగంగా, చట్టబద్ధంగా మార్చడానికి కృషి చేస్తానని, పార్టీపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయమని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తానని ఆయన చెప్పారు. ప్రాథమిక మార్క్సిజం-లెనినిజం-మావోయిజం గురించి తెలిసిన ఎవరికైనా కమ్యూనిస్ట్ పార్టీ చట్టబద్ధంగా, బహిరంగంగా ఉండటం సాధ్యం కాదనే వాస్తవం అర్థమవుతుంది. దేవ్జీ సౌకర్యవంతంగా అనుసరిస్తున్న లొంగిపోయే రాజకీయాలకు కామ్రేడ్ లెనిన్ ఇచ్చిన సమాధానం ఇది: "చట్టబద్ధమైన పత్రికలలో రహస్య కార్యకలాపాలకు వ్యతిరేకంగా గానీ, బహిరంగ పార్టీకి అనుకూలంగా గానీ ముందుకు రావడం మన పార్టీని విచ్ఛిన్నం చేయడమే. ఇలా చేసే వారిని మనం పార్టీకి బద్ధ శత్రువులుగా పరిగణించాలి" (బ్రస్సెల్స్ సమావేశానికి సమర్పించిన నివేదికలో వి.ఐ. లెనిన్). అందువల్ల దేవ్జీ మన పార్టీకి బద్ధ శత్రువు మరియు అతను ఒక ఉన్నత స్థాయి ద్రోహి. లెనిన్ ద్రవీకరణవాదాన్ని ఇలా నిర్వచించారు --- "రహస్య కార్యకలాపాలను త్యజించడం, దానిని రద్దు చేయడం మరియు దాని స్థానంలో చట్టబద్ధత పరిమితుల్లోనే, ఎట్టి పరిస్థితుల్లోనైనా ఒక నిర్దిష్ట రూపం లేని సంఘాన్ని ఏర్పాటు చేయడం. అందువల్ల, పార్టీ ఖండించేది చట్టబద్ధమైన పనిని కాదు, దాని ఆవశ్యకతపై పట్టుబట్టడాన్ని కూడా కాదు. పాత పార్టీ స్థానంలో ఒక నిర్దిష్ట రూపం లేని, బహిరంగమైన, పార్టీ అని పిలవలేని దానిని ప్రవేశపెట్టడాన్ని పార్టీ ఖండిస్తుంది. బేషరతుగా ఖండిస్తుంది." మేము దేవ్జీని విప్లవ ముసుగులో ఉన్న మరో సోనుగా పరిగణిస్తాము.ఇటువంటి నవ-ప్రచండిజానికి భవిష్యత్తు లేదు, నేపాల్‌లో యువత దానిని తిరస్కరించడం మనమందరం చూశాం. పార్టీని బహిరంగ చట్టబద్ధమైన పార్టీగా మార్చాలన్న దేవ్‌జీ కల గురించి, ఆయన పార్టీని నిర్వీర్యం చేయాలనే వాదనకు సమాధానంగా కామ్రేడ్ లెనిన్ చెప్పిన మాటలను ఉదహరిస్తున్నాము.భయం అనేది అవకాశవాదానికి ఒక ప్రత్యేక లక్షణం అని కామ్రేడ్ మార్క్స్ అన్నారు. కామ్రేడ్ రాజు దా, కోసా దా, కామ్రేడ్ హిద్మా వీరందరి ముందు ఈ పరిస్థితి ఎదురైంది, కానీ వారు పార్టీ రాజకీయ మార్గం కోసం అమరవీరులు కావడానికే ఎంచుకున్నారు.

వారికి ఆ రాజకీయ మార్గమే ప్రాణం. కానీ దేవ్‌జీ వంటి వ్యక్తికి ఇది మార్గం కాదు, ఆయన పార్టీని నిర్వీర్యం చేయడాన్ని ఎంచుకున్నారు. పార్టీని నిర్వీర్యం చేయడం గురించి మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ ఇలా అన్నారు, "పార్టీని త్యజించేంత వరకు వెళ్ళే అవకాశవాదమే నిర్వీర్యం చేయడం. పార్టీ ఉనికిని గుర్తించని వారిని చేర్చుకుంటే పార్టీ మనుగడ సాగించలేదనేది స్పష్టం. ప్రస్తుత పరిస్థితులలో 'భూగర్భ' వ్యవస్థను త్యజించడం అంటే పాత పార్టీని త్యజించడమేనని కూడా అంతే స్పష్టంగా అర్థమవుతుంది." పార్టీలో అంతర్గత చీలిక ఉందని కొన్ని మీడియా సంస్థలు విలపించడంలో ఆనందం పొందుతున్నాయి. కానీ పార్టీని విచ్ఛిన్నం చేయాలనుకునే వారికి వ్యతిరేకంగా పోరాడకుండా పార్టీ నిర్మాణ కార్యం అసాధ్యమనే విషయాన్ని ఈ అజ్ఞానులు గ్రహించలేరు. అందువల్ల, పార్టీలో చీలిక అనేదేమీ లేదని, మేమంతా పార్టీలోని పాలకవర్గ శక్తుల నిర్మూలనవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని పునరుద్ఘాటించాలనుకుంటున్నాము.

మా కమిటీ అవకాశవాదం, నిర్మూలనవాదం మరియు సవరణవాదం అనే ప్రశ్నలపై వ్యాసాలు, ప్రకటనలు మరియు పత్రికా ప్రకటనలను తీసుకువచ్చింది. ప్రపంచ ప్రజలు సోనును బట్టబయలు చేశారు, అందువల్ల విప్లవకారుల శ్రేణులను గందరగోళానికి గురిచేయడానికి పాలకవర్గం దేవ్‌జీ ముఖాన్ని పైకి లేపవలసి వచ్చింది. కామ్రేడ్స్, మనం భ్రమలకు లోనుకావద్దు, దృష్టిని కోల్పోవద్దు. భారతదేశంలో విప్లవ కమ్యూనిస్టు ఉద్యమం ఇంతటి తీవ్రమైన ఎదురుదెబ్బను ఎదుర్కోవడం ఇది మొదటిసారి కాదు, గతంలో 1970లలో కూడా మనం ఇలాంటి ఎదురుదెబ్బనే ఎదుర్కొన్నాము. కామ్రేడ్ చారు మజుందార్ అమరత్వం తర్వాత పార్టీ విచ్ఛిన్నమై, అనేక అవకాశవాద శక్తులు పుట్టుకొచ్చాయి, పలు చీలిక వర్గాలు ఏర్పడ్డాయి.

దేశంలో విప్లవానికి కేంద్రం ఏదీ మిగల్లేదు, అయినప్పటికీ మేము పునరుజ్జీవనం పొంది గెరిల్లా స్థావర ప్రాంతాలను నిర్మించగలిగాము. ప్రస్తుతం మాకు ప్రముఖ కమిటీలు ఇంకా ఉన్నాయి మరియు మా కేంద్ర కమిటీ వ్యూహాత్మక ప్రాంతాలలో ప్రజాయుద్ధానికి నాయకత్వం వహిస్తూనే ఉంది. విజయం మాదే! జార్ చక్రవర్తికి చెందిన అత్యంత దారుణమైన, నిర్దాక్షిణ్య శక్తులు సైతం, భూగోళంలోని సగభాగంపై ఎర్రజెండాను ఎగురవేయకుండా మమ్మల్ని అడ్డుకోలేకపోయాయి. మేము అదే వారసత్వానికి వారసులం; మేము అవకాశవాద, రద్దువాద, సవరణవాద శక్తులను ఓడించి, నూతన ప్రజాస్వామ్య విప్లవం దిశగా, ఆపై సామ్యవాదం వైపుకు, చివరగా కమ్యూనిజం వైపుకు ముందుకు సాగుతాము.భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు), ఉత్తర సమన్వయ కమిటీ పేరుతో ఒక లేఖ ను విడుదల చేసింది.

## డిప్యూటీ కలెక్టర్ ఆంధ్రప్రదేశ్ ఎస్ సి ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజర్ కే కృష్ణవేణి కి ఘన సన్మానం



ఖమ్మం, అమరావతి, నేటి శుభోదయ ::: కొణిజర్ల తాసిల్దారుగా పనిచేసే జాయింట్ కలెక్టర్ ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ కే కృష్ణవేణి పదవి విరమణ పొందుతున్న సందర్భంలో గురువారం రాత్రి విజయవాడలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డోల బాల వీరాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ ఎస్సీ కార్పొరేషన్ సెక్రటరీ ఐఏఎస్ ఎంఎం నాయక్ కార్పొరేషన్ చైర్పర్సన్ ఊడవల్లి శ్రీదేవి, మాజీ జడ్పి సిపిఐ ఫ్లోర్ లీడర్ దొండపాటి రమేష్, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మోటపూతుల బాబురావు లు పాల్గొని కృష్ణవేణి ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణవేణి ఉద్యోగ బాధ్యతలు నిజాయితీగా నిబద్ధత సుదీర్ఘకాల ఉద్యోగ బాధ్యతలు పదవీ వివరణ ముందే వరకు బాధ్యతలు విస్మరించకుండా నిర్వహించిన కృష్ణవేణి ఉద్యోగులకు ఆదర్శమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుమారుడు డాక్టర్ శివకృష్ణ, కోడలు డాక్టర్ శశాంక వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ టి.సి.యస్. కు ఎంపికైన యస్.బి.ఐ.టి. విద్యార్థి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ టి.సి.యస్. కు తమ కళాశాలకు చెందిన విద్యార్థి చిల్లపల్లి శివరామ్ ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ క్వాలిఫైయర్ టెస్ట్ (ఎన్.క్యూ.టి.) ద్వారా ప్రవేశ పరీక్షలో పాల్గొని డిజిటల్ కేటగిరిలో ఉద్యోగానికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి శివరామ్‌ను అభినందించారు. టాటా కన్సల్టెన్సి సర్వీసెస్ (టి.సి.ఎస్.) లో సిస్టమ్స్ ఇంజనీర్ గ్రేడ్ సి-1కు తమ విద్యార్థి శివరామ్ ఎంపికవ్వడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి హర్షం వ్యక్తం చేసారు. శిక్షణ కాలం అనంతరం శివరామ్‌కు 7.09 లక్షల వార్షిక ఆధాయం అందుకొనున్నట్లు కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అలుముకున్న ఆర్థిక సంక్షోభం, ఉద్యోగుల లేఆఫ్‌ల తరుణంలో తమ విద్యార్థి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధించటం గర్వించదగ్గ విషయమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ తెలిపారు. పట్టుదలతో ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యమేనని తమ విద్యార్థి శివరామ్ నిరూపించినట్లు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డాక్టర్ యన్. సవిత, కోఆర్డినేటర్ డాక్టర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలే లక్ష్యం..మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.సుమతి ఐపీఎస్

**సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల కట్టడిపై ప్రత్యేక దృష్టి**

**టెక్నాలజీ ఆధారిత పోలీసింగ్ తో నేరాలకు చెక్..**



నేరెడ్ మెట్ మల్కాజిగిరి కమిషనరేట్ , మే 1:మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారిణి బి. సుమతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. మల్కాజ్గిరి కి మొదటి మహిళ పోలీస్ కమిషనర్ గా నియమించడం ఆనందంగా బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. ప్రజలకు అత్యంత పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడమే తన ప్రథమ కర్తవ్యమని సీపీ సుమతి పేర్కొన్నారు. మల్కాజిగిరి కమిషనరేట్‌కు ప్రశాంతమైన ప్రాంతంగా మంచి పేరుంది. ఆ ఖ్యాతిని కాపాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో ఎక్కడా రాజీ పడకుండా పనిచేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. సాంకేతికతతో నేరాలకు చెక్ నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని (టెక్నాలజీ ) విస్తృతంగా వినియోగిస్తామని సీపీ తెలిపారు. ఏ ఐ ఆధారిత "టీజీ క్యూస్ట్ " వినియోగిస్తమన్నారు. ముఖ్యంగా మారుతున్న కాలానికి అనుగుణంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల కఠినంగా ప్రాసెస్ ఓరియెంటెడ్ ఒ రిజల్ట్ ఓరియెంటెడ్ అప్రోచ్ తో వ్యవహరిస్తామని, బాధితులకు సమాచార పూరిత త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నేరాల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. మాదకద్రవ్యాల కట్టడి.. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సమాజానికి పెను సవాలుగా మారిన "మాదకద్రవ్యాల (డ్రగ్స్ )" అక్రమ రవాణా, వినియోగంపై ప్రివెన్షన్, డిటెక్షన్ ఎఫెక్టివ్ ఇన్వెస్టిగేషన్ పై దృష్టి పెడతామనీ ఆమె హెచ్చరించారు. యువత మత్తుకు బానిస కాకుండా ఆధారిత నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే, కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు."మహిళా పోలీస్ కమిషనర్‌గా నన్ను నియమించిన ప్రభుత్వానికి, సహకరించిన డీజీపీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకతతో మా టీమ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ఆమె అన్నారు.

## భద్రాచలం త్రివేణి పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల ప్రభంజనం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 01,( నేటి శుభోదయ),త్రివేణి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కే దర్శిని 579/600 మార్కులతో భద్రాచలం డివిజన్ టాప్ ప్లేస్ లో నిలిచింది. అదేవిధంగా పి. హర్షిణి ప్రియ 574/600, కే.మనోహర్ రెడ్డి 572/600 , జి పి ఎల్ అక్షయ 570/600 మరియు వై.సాయి సిరి 570/600 వంటి టాప్ మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. త్రివేణి పాఠశాలలో మొత్తం పదవ తరగతి విద్యార్థులు 82 మందికి గాను 51 మందికి పైగా 500 మార్కులతో విజయ డంకా మోగించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్. తెల్లం వెంకటరావు మొదటి విభాగంలో లో నిలిచిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో టాప్ ప్లేస్ లో నిలిచిన త్రివేణి పాఠశాలకు, సహకరించిన తల్లి దండ్రులకు మరియు బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఇంత అత్యధిక శాతం మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులందరకి శుభాశీస్సులు అందించారు .త్రివేణి పాఠశాలలో ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వారి యొక్క సత్తా చాటుతున్నందుకు,ఈ ఘన విజయాని కి చక్కటి ప్రణాళికను రూపొందిస్తున్న యాజమాన్యాని కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిరుపమ,ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమల, అకాడమిక్ ఇన్చార్జి నరేష్ ,క్యాంపస్ ఇన్చార్జి సురేష్ , సందీప్ మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉద్యమాలే హక్కుల సాధనకు శరణ్యం



ఖమ్మం , నేటి శుభోదయ ::: ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రధాన తపాలా కార్యాలయం ముందు శుక్రవారం ఎన్ ఎఫ్ పి ఈ అరుణ పతకాన్ని రాష్ట్ర నాయకులు లెనిన్ శ్రీనివాస్, పెరుగు నాగేశ్వర్ రావు, ఎస్ వి రావు లు ఎగుర వేశారు. ఈ సందర్భంగా లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం పట్టించుకోకుండా, కార్మికులు హక్కులను హరించే కొత్త చట్టాలను తీసుకువచ్చి దేశ కార్మిక శ్రామిక వర్గాన్ని భయభ్రాంతులకు గురిచేస్తూ ఉద్యోగ రక్షణ ఒక ఎండమావిగా తయారైనదని ఉద్యోగులుగా ఉనికి కోసం ఉద్యమిశీచాలని పిలుపునిచ్చారు. ఇంకా పెరుగు నాగేశ్వర్ రావు, బి రవీందర్, బండి సతీష్, ఎస్ వి రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసించా రు. ఈ కార్యక్రమం లో సురేష్, అబ్దుల్, ఆది, రాదా కృష్ణ, వెంకన్న, వీరయ్య తదితరులు పాలుగోన్నారు.

## కల్వకోలు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి సమీక్ష - పెండింగ్ పనులు వేగవంతం చేయాలని సర్పంచ్ సూచన

**లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించిన అధికారులు -- బిల్లుల విడుదలకు విజ్ఞప్తి.**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 01:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ కోరారు.ఈ సందర్భంగా మండల్ హౌసింగ్ డీఈ బిక్కు నాయక్,మండల్ హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్‌లను గ్రామానికి పిలిపించి లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు.ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం జరుగుతున్న లబ్ధిదారులకు త్వరగా పనులు పూర్తి చేయాలని కౌన్సిలింగ్ ఇచ్చారు.అలాగే పెండింగ్‌లో ఉన్న బిల్లులను వీలైనంత త్వరగా విడుదల చేయాలని సంబంధిత అధికారులను సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ శ్రీనివాస్,లబ్ధిదారులు ఆముదాలపల్లి లక్ష్మి, ఆశిపల్లి ప్రదీప్,బక్కని సునీత,గూడెం రాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమజీవుల హక్కుల కోసం ఎర్రజెండా నిరంతరం పోరాటం చేస్తుంది:యాదయ్య



( నేటి శుభోదయ మహేశ్వరం మే 01:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో పల్నాటి యాదయ్య మాట్లాడుతూ..ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా 1.5.2026 న మహేశ్వరం మండలంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్నాటి యాదయ్య సిపిఐ పార్టీ జెండాను ఎగురవేశారు.అలాగే నాగారం గ్రామంలో కూడా జెండా ఎగురవేత కార్యక్రమం జరిగింది.అదే విధంగా మహేశ్వరం మండలంలో దత్తు నాయక్ ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా పల్నాటి యాదయ్య మాట్లాడుతూ శ్రమజీవుల హక్కుల కోసం ఎర్రజెండా నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.పేద ప్రజల హక్కుల సాధనకై ఎర్రజెండా ఎప్పటికీ ముందుంటుందని తెలిపారు.12 గంటల పని దినాలను కుదించి 8 గంటల పని విధానం సాధించడానికి కార్మికులు ఎన్నో పోరాటాలు చేసినట్లు పేర్కొన్నారు.గత 141 సంవత్సరాలుగా ఏఐటీయూసీ కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దేవేందర్, బ్రహ్మచారి,యాదయ్య,కందుకూరు కార్యదర్శి రాజు,రాములు,ఈశ్వరయ్య, నాగమ్మ, చంద్రయ్య, కుమార్, అరుంధ, నరసింహ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కోళ్లపడకాల్‌లో బీఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ ఏర్పాటు

**హనుమ్మగల్ల సుధాకర్ అధ్యక్షుడిగా ఎన్నిక**

**యువత,వివిధ సెల్ కమిటీలు కూడా ప్రకటింపు.**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 01:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కోళ్లపడకాల్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కమిటీకి హనుమ్మగల్ల సుధాకర్ అధ్యక్షుడిగా ఎన్నిక కాగా,పరశురాం,బండ రమేష్ ఉపాధ్యక్షులుగా, కుమ్మరి చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.మల్లెల ఆనంద్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా,ఎలుకటి మల్లేష్ ప్రచార కార్యదర్శిగా,చాకలి మహేందర్ కార్యదర్శిగా నియమితులయ్యారు.కార్యవర్గ సభ్యులుగా నందిగామ బాలయ్య,గుడిసె బాలయ్యలను ఎంపిక చేశారు.యూత్ కమిటీ అధ్యక్షుడిగా ఆవుల వంశీ,ఉపాధ్యక్షులుగా నందిగామ మహేందర్,ప్రధాన కార్యదర్శిగా ఆవుల ప్రశాంత్,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆవుల సాయికుమార్ నియమితులయ్యారు.అలాగే ఎస్సీ,బీసీ,ఎస్టీ సెల్ కమిటీలను కూడా ప్రకటించారు.ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కడిగాళ్ల రామకృష్ణ బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎలుకటి మహేందర్,ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా నేనావత్ నరేష్ నాయక్ బాధ్యతలు చేపట్టారు.సోషల్ మీడియా అధ్యక్షుడిగా ఎలుకటి సాయి చంద్ర నియమితులయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ,రాబోయే రోజుల్లో కే.చంద్రశేఖర్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రజల ముందుంచి పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.మరోసారి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని గెలిపించి మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల మల్లేష్,మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, మాజీ సర్పంచ్ నరసింహ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ కుమార్,సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు,వివిధ అనుబంధ సంస్థల ప్రతినిధులు,మాజీ అధ్యక్షుడు ఎలుకటి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో నారాయణ పాఠశాల ప్రభంజనం -- 100% ఉత్తీర్ణత

**వెలిమల నారాయణ స్కూల్ సత్తా చాటింది -- టాప్ మార్కులతో విద్యార్థుల మెరుపు.**




( నేటి శుభోదయ మహేశ్వరం మే 01:)రంగారెడ్డి జిల్లా వెలిమలలోని నారాయణ పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది.ఈ సందర్భంగా కే.పి జోన్ ఏజీఎం వేణుగోపాల్ మాట్లాడుతూ, వెలిమల బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు కీర్తి తీసుకువచ్చారని తెలిపారు.ఈ ఫలితాల్లో నిహాల్ చందన్ 582/600 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా,హర్షవర్ధన్ 580/600 మార్కులు సాధించి మెరిసాడు.ఇతర విద్యార్థులు కూడా ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల ప్రతిష్ఠను పెంచారని ఆయన పేర్కొన్నారు.వెలిమల నారాయణ పాఠశాల డీన్ హరీష్ కృష్ణ,ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ,ఏవో రామారావు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.వారి కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితంగా ఈ సంవత్సరం పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించామని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే గేదె మృతి

:సర్పంచ్ దేవేందర్ నాయక్ ఆరోపణ



( నేటి శుభోదయ మహేశ్వరం మే 01:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని మైలార్ బై తండాకు చెందిన రైతు మునావత్ పాండు పొలంలో ఈరోజు ఉదయం సుమారు 5:30 గంటల సమయంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది.వ్యవసాయ భూమిలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలిన కరెంట్ షాక్ వల్ల ఆయనకు చెందిన పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో రైతుకు సుమారు రూ.1.50 లక్షల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.ఈ సంఘటనపై గ్రామస్తులు,రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ శాఖ అధికారులు సమయానికి కరెంట్ సరఫరా చేయకపోవడం,అలాగే నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని వారు ఆరోపిస్తున్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు నిరంతరాయంగా మరియు సమయానికి విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనను గంగారం గ్రామ సర్పంచ్ ఎం.దేవేందర్ నాయక్ తీవ్రంగా ఖండించారు. బాధిత రైతుకు తగిన నష్టపరిహారం చెల్లించాలని సంబంధిత అధికారులను కోరారు.సమాచారం అందుకున్న పోలీసులు, పశువైద్య అధికారులు,విఆర్‌ఓ సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్,వార్డ్ సభ్యులు పద్మాదేవ,మోహన్,ఎస్సై ధనుంజయ్,విఆర్‌ఓ శ్రీనివాస్,గ్రామ సెక్యూరిటీ నవీన్ యాదవ్,పశు వైద్యురాలు లలిత,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## శిఖర ప్రతిష్టాపన చేసిన హంపీ పీఠాధిపతి విరూపాక్ష విద్యారణ్య భారతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 01 నేటి శుభోదయ :పౌర్ణమి సందర్భంగా శుక్రవారం రోజు ఇందూర్ నగరం కి వచ్చేసిన హంపీ పీఠాధిపతి విరూపాక్ష విద్యారణ్య భారతి నగరంలోని గల శ్రీ శుభం కరోతి కళ్యాణ గణపతి దేవాలయం నూతన శిఖర ప్రతిష్టాపన స్వామి వారి యొక్క చేతుల మీద నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి మాట్లాడుతూ....లోక కళ్యాణం కోసం ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు అన్నప్రసాదాలు విస్తృతంగా నిర్వహించాలని ఆ విఘ్నేశ్వర భగవంతుని ఆశీస్సులు ఇందూరు నగర ప్రజలకు లభిస్తాయి ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రఘువీర్ గోపాల్,కార్యదర్శి శ్యాంసుందర్ అగర్వాల్,ఆలయ కమిటీ సభ్యుడు,న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్,జగన్మోహన్ గౌడ్,నీలకంఠ రావు,వసంత్ రావు,రణవీర్ భూపాల్,ఆలయ పూజారులు కిశోర్,శివ్ కుమార్ దీపు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## మేడే ను ఘనంగా నిర్వహించుకున్న ఫిమాకం ఎంప్లాయిస్ యూనియన్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 01,( నేటి శుభోదయ),మేడే సందర్భంగా ఫిమాకం ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కదారు వెంకటేశ్వర రావు యూనియన్ జనరల్ సెక్రెటరీ పి వి వి ఎస్ ఎన్ వి ప్రసాద్ ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులకు టీ షర్టులను యూనియన్ గుర్తుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ సభ్యులు ఎం.వి చిరంజీవి రావు, కే నాగేశ్వరరావు, యాగయ్య తదితరులు పాల్గొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అదేవిధంగా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ గద్దం వెంకటేశ్వర్లు, ప్రెసిడెంట్ పాండవుల ఉపేందర్, లక్ష్మీనారాయణ, చంద్రరావు, ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కదారు వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ యూనియన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానితులు నల జాల సత్యనారాయణ, ఎస్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## మల్కాజిగిరి సీపీగా బి. సుమతికి శుభాకాంక్షలు తెలిపిన

ప్రింట్ మీడియా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది యాదగిరి



నేరెడ్ మెట్,మల్కాజిగిరి కమిషనరేట్ , మే 1 :మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ తొలి మహిళా కమిషనర్‌గా బి. సుమతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మల్కాజిగిరి ప్రింట్ మీడియా కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ గడ్డమీది యాదగిరి ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా వృక్ష నాటకాన్ని అందజేశారు. సీపీగా బాధ్యతలు స్వీకరించిన సుమతి ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పోలీసింగ్ అందించి శాంతిభద్రతల పరిరక్షణలో మెరుగైన సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.మల్కాజిగిరి కమిషనరేట్‌కు తొలి మహిళా కమిషనర్‌గా నియామకం కావడం గర్వకారణమని పేర్కొంటూ, ఆమె నాయకత్వంలో పోలీసింగ్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సీపీ సుమతి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## కొత్తా సీతారాములుకు శ్రామిక శక్తి అవార్డు



ఖమ్మం, నేటి శుభోదయ ::: కార్మిక దినోత్సవం సందర్భంగా సుహృద్భావ పారిశ్రామిక సంబంధాలు, కార్మిక సంక్షేమం నకు విశేష కృషి కృషి వచ్చినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన శ్రామిక అవార్డును జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు అందు కున్నారు. హైదరాబాదులో రవీంద్ర భారతిలో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త సీతారాములు కు జిల్లా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు మతిన్ భాయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోరాటాలకు స్ఫూర్తి మేడే- మోడీ కార్మిక వ్యతిరేకి

- హింసతో సిద్ధాంతాన్ని చంపలేరు- సిపిఐ నేత డాక్టర్ కంకణాల నారాయణ - ఖమ్మంలో సిపిఐ మేడే ప్రదర్శన




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ వ్యాప్తంగా అనేక పోరాటాలకు మేడే స్ఫూర్తిగా నిలిచిందని ఆ స్ఫూర్తి అనేక విజయాలకు నాంది పలికిందని సిపిఐ జాతీయ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు డాక్టర్ కంకణాల నారాయణ తెలిపారు. అనేక దశాబ్దాల పాటు వీరోచిత పోరాటాలతో సాధించుకున్న హక్కులు ఇప్పుడు హరించబడుతున్నాయని ఆయన ఆరోపించారు. 141వ మేడేను పురస్కరించుకుని శుక్రవారం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నెహ్రూ నగర్ లోని పాత సిపిఐ కార్యాలయం నుండి పెవిలియన్ మైదానం వరకు ప్రదర్శన నిర్వహించారు. వైరారోడ్డు, పాత బస్టాండ్ మీదుగా ప్రదర్శన పెవిలియన్ మైదానంకు చేరుకుంది. సిపిఐ జిల్లా కాద్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ శ్రమ దోపిడీ పెరుగుతుందని కార్పొరేట్ వర్గాలకు అనుగుణంగా కార్మిక చట్టాలను సవరించడంతో ఈ పరిస్థితి దాపురించిందన్నారు. ఎనిమిది గంటల స్థానే 12 గంటల పని విధానానికి మోడీ సర్కార్ రాజ ముద్ర వేయడం శోచనీయమన్నారు. 141 ఏళ్ల క్రితం పని గంటల తగ్గింపు కోసమే పోరాడి అనేక మంది అశువులు బాశారని ఇప్పుడు కూడా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా మరో చారిత్రిక పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని నారాయణ పిలుపునిచ్చారు. ప్రత్యర్థి పార్టీలను లక్ష్యంగా పనిచేస్తున్న మోడీకి పాలనపై పట్టు లేదని అసలు పాలనే లేదని అంతా కార్పొరేట్ సేవ మాత్రమేనని ఎద్దేవా చేశారు. కోట్లాది రూపాయలు బ్యాంకులకు ఎగవేసి విదేశాలలో కులుకుతున్న వారిని వదిలేసి నష్టాల పేరుతో బ్యాంకులను విలీనం చేస్తున్నారని నారాయణ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 10 కోట్ల మంది కోసం చేసిన ఖర్చుకు నాలుగు రేట్లు, 40 మంది దొంగలు బ్యాంకులకు ఎగవేశారని దీనిపై మోడీ స్పందించరన్నారు. మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం కేవలం అటవీ ఖనిజ సంపదను కొందరికి కట్టబెట్టేందుకు మాత్రమే జరిగిందన్నారు. కటాఫ్ డేట్స్, హింస వ్యక్తులను సంహరించగలవు కానీ సిద్ధాంతాన్ని చంపలేవని నారాయణ తెలిపారు. రానున్న శాసనసభ ఎన్నికల ఫలితాల తర్వాత జమిలీ ఎన్నికలపై ప్రధాన మోడీ దృష్టిసారించే అవకాశం ఉందన్నారు. దేశంలోనే తొలిసారి పుదుచ్చేరిలో పోరాడి సి. సుబ్బయ్య నాయకత్వాన ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించడం జరిగిందని అటువంటి పోరాటాలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన జరగాల్సిన అవసరం ఉందన్నారు. జన చైతన్యమే లక్ష్యంగా పని చేయాలన్నారు. కవిత వ్యవహారం కేసిఆర్ కుటుంబ వ్యవహారమని కేసిఆర్ తెలంగాణ సెంటిమెంట్ను పక్కనపెట్టి తెలంగాణ వ్యతిరేకులకు అవకాశం కల్పించారని నారాయణ తెలిపారు. బిజెపి వ్యతిరేకులు చేస్తే తప్పు అనుకూలూరు చేస్తే ఒప్పు అన్న చందంగా మోడీ టీమ్ పని చేస్తుందన్నారు. తమిళనాడులో చంద్రబాబు కమ్యూనిస్టులను విమర్శించడం సరికాదని కమ్యూనిస్టులు లేని సమాజాన్ని చూడటం ఎవరి తరం కాదన్నారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా లు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి,రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ కె జానిమియా, మహ్మద్ సలాం, అజ్మీర రామ్మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, సిపిఐ నాయకులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మిడికంటి వెంకటరెడ్డి, సీతామహాలక్ష్మి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, యానాలి సాంబశివరెడ్డి, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు తాటి నిర్మల, జాకీర్, సైదా, వరదా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు. సిపిఐ కార్యాలయంలో 141వ మేడేను పురస్కరించుకుని ఖమ్మం బైపాస్ రోడ్డులోని సిపిఐ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఎగురవేశారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వర్లు, తాటి నిర్మల, పి. మోహన్రావు, పోటు పూర్ణచంద్రావు, ఆఫీస్ సెక్రటరీ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## రైతుకు న్యాయం చేయాలి అన్యాయ వసూళ్లను తక్షణం నిలిపివేయాలి

రైతు బతికితేనే దేశం బతుకుతుంది"- ఈ నిజాన్ని గుర్తించి రైతుకు అండగా నిలవాలి



( నేటి శుభోదయ మహేశ్వరం మే 1:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో శ్రీశైలం హైవేపై హైదరాబాద్ నుంచి కందుకూరు వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన గంపలు, బండ్లపై పండ్లు,కూరగాయలు అమ్ముకుంటున్న చిరు వ్యాపారుల నుంచి రోజుకు రూ.100 వరకు రుసుము వసూలు చేస్తున్నారని (100ఇ30=3000) ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పురపాలక సంఘం, తుక్కుగూడ తైబజార్ సభ్యుల పేరుతో ఈ వసూళ్లు జరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.గ్రామాల్లో అమ్ముకునే అవకాశం లేకపోవడంతో హైవే పక్కనే తమ జీవనోపాధి కోసం వస్తువులు విక్రయిస్తున్నామని, కానీ అక్కడ కూడా రోజువారీగా డబ్బులు తీసుకుంటున్నారని బాధితులు వాపోతున్నారు. "మేము వేలంలో కోట్లు పెట్టి హక్కులు పొందామని చెప్పుకుంటూ మమ్మల్ని డబ్బులు చెల్లించమంటున్నారు. ఒక రోజు రూ.100, మరుసటి రోజు రూ.200 తీసుకుంటున్నారు. రోడ్డు మీద అమ్ముతున్నామని బెదిరిస్తున్నారు. మేము ఎక్కడికి వెళ్లాలి?" అంటూ వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు.రైతులు కూడా తమ ఆవేదన వ్యక్తం చేస్తూ, విత్తనం వేసినప్పటి నుంచి పంట అమ్ముకునే వరకు ప్రతి దశలో ఎవరో ఒకరు డబ్బులు వసూలు చేస్తున్నారని, రైతుకు నిజంగా మేలు చేసే వారు ఎవరూ లేరని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు, వ్యాపారులు, రైతులు కోరుతున్నారు.




## ప్రభుత్వ సలహాదారు(బీసి సంక్షేమం,అభివృద్ధి) గా మాజీ ఎంపీ వీ హెచ్ నియామకంపై అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా(బీసీ సంక్షేమం,అభివృద్ధి) గా మాజీ ఎంపీ వీ హెచ్ నియామకం పట్ల హర్షం వెలిబుచ్చిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అదే వారిని నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహచర మంత్రివర్గ సభ్యులకు ధన్యవాదాలుతెలిపారు. అదే విధంగా వీ హెచ్ హనుమంతరావు కు అభినందనలు తెలిపారు, మే డే ను పురస్కరించుకొని కార్మిక సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

## మేడేస్ఫూర్తితో కార్మిక చట్టాల కోసం ఐక్యంగా పోరాడుదాం. కోమగల రాజు

కందుకూర్ మండలం కోమగల రాజు ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యవర్గ సభ్యులు




( నేటి శుభోదయ మహేశ్వరం మే 01:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో..బి దత్తు నాయక్ ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం కందుకూరు మండలం ఏఐటియుసి యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మ గళ్ళ రాజు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు ర్యాలీ నిర్వహించడం జరిగింది.లి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి దత్తు నాయక్ హాజరై జెండా ఆవిష్కరణ చేసి కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని నినదిస్తూ సాగిన పోరాటాన్ని గుర్తుచేసుకొని సమ సమాజ నిర్మాణం కోసం కార్మిక వర్గం పోరాడాలి అని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ పిలుపునిచ్చారు.నాడు అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చిందించిన రక్తంతో ఎరిపెక్కిన ఎర్రజెండాలు చేత పట్టుకొని ప్రపంచవ్యాపితంగా కార్మికులు ఏకమై పోరాడి 8 గంటల పని చట్టాలను, కనీస వేతనాలను ఇతర మౌలిక చట్టాలను సాధించారని ఆయన గుర్తు చేశారు ఆనాటి పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోడ్ ల ను తెచ్చి వాటిని నిర్వీర్యం చేశారని ఆయన విమర్శించారు. కార్మిక చట్టాలను సాధించుకోవడానికి నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేసేవరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మేడే దినాన్ని పోరాటాల దినంగా మార్చి భవిష్యత్తు ఉద్యమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కందుకూరు మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది. సిపిఐ పార్టీ జెండాను పార్టీ మండల కార్యదర్శి కొమ్మ గళ్ళ. రాజు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు పి దేవేంద్ర గౌడ్, సాంసంగ్, యాదగిరి, కొమగల శివ, ప్రవీణ్ రాకేష్ సాయి తదితరులు పాల్గొన్నారుకొమగల రాజు ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కందుకూరు మండలం

## స్ఫూర్తినిచ్చిన మేడే కవిసమ్మేళనం




ఖమ్మం, నేటి శుభోదయ :: ప్రపంచ కార్మిక దినోత్సవం, కవి బుక్కా సత్యనారాయణ జన్మదినోత్సవంవికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం బస్సు డిపో పక్కన ఒక అపార్ట్మెంట్ సెల్లార్ లో రెంటాల చిన్న హుస్సేన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో అతిధులు గా నామవరపు కాంతేశ్వర్ రావు, కొలికొండ అజయ్ కుమార్, తోటపల్లి సృజన్ కుమార్, లెనిన్ శ్రీనివాస్, తిరునగరి శ్రీనివాస రావు, బుక్కా సత్యనా రాయణలు మేడే యొక్క ప్రాధాన్యతను కార్మికులు ఎనిమిది గంటలకు పనికోసం చేసిన పోరాట స్ఫూర్తిని తెలియజేశారు. మన దేశం లో కార్మికులు కర్శకులు కష్టజీవుల హక్కులు కాలరాయబడుతూ వున్నాయని ప్రశ్నిశీచే గొంతులకు సంకెళ్లతో బిగి స్తున్నారని స్వాతంత్ర్యం వచ్చాక కూడా స్వేచ్ఛ దూరమైనదని పోరాడి సాధించిన హక్కులు ఎండమావులుగా మారాయని సంపన్నులకీ దోచిపెట్టే నీతి కొనసాగుతుశీదని వికాస వేదిక సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ తెలియజేశారు. కవి సమ్మేళనం కు యడవల్లి శైలజ అధ్యక్షులుగా, పంజాల ఐలయ్య సమన్వయ కర్తగా సీతాలా నాయక్, మలిశెట్టి కృషమూర్తి, చింతమళ్ళ సునీత అతిధులుగా నిర్వహించిన కార్యక్రమం లో కవిత్వం పరుగులు పెట్టించారు సలాం, వై రాజేందర్, కృష్ణారావు, కట్టేకోల చిన్న నరసయ్య, యాదగిరి, సంగయ్య, రౌతు రవి, నరసింహ చారి మొదలుగు వారు కవితా గానం చేశారు. వివిధ రంగాల కార్మికులను నల్ల కృష్ణ మూర్తి, శైలు,మందుల వీరభద్రం, గరిదేపల్లి శోభనాద్రి, బుర్ర వెంకటేశ్వర్లు లను ఘనంగా సత్కరించారు.



# మంథని అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు

గోదావరిలో స్వచ్ఛ జలాలు ఉండేలా చర్యలు
పట్టణ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
ప్రభుత్వ భవనాల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి. మంథనిలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని, మే-01, నేటి శుభోదయ:మంథని పట్టణ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మంథని పట్టణంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరి నదిని సందర్శించిన మంత్రి, నదిలో స్వచ్ఛమైన నీరు ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న కొత్త మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించిన మంత్రి, భవన నిర్మాణంలో కొన్ని మార్పులు సూచించారు. ప్రతి గది స్పష్టంగా కనిపించేలా ఉండాలని, సమృద్ధిగా గాలి, వెలుతురు వచ్చే విధంగా నిర్మాణం చేయాలని తెలిపారు. విద్యుత్ వినియోగం సమర్థవంతంగా ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని, ప్రతి గదికి కిటికీలు ఉండాలని సూచించారు. అలాగే నిర్మాణంలో ఉన్న ఎంఆర్వో, ఆర్డీవో, సమగ్ర మండల కార్యాలయ సముదాయాలను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలోని పాత భవనాన్ని ఐటి శాఖకు కేటాయించి పునరుద్ధరణ చేపట్టాలని మంత్రి సూచించారు. మంథనిలోని అయ్యగారి చెరువును సందర్శించిన మంత్రి, బండ్ సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, రహదారి క్లియర్ చేసే చర్యలు తీసుకోవాలని నీటిపారుదల అధికారులను ఆదేశించారు. అలాగే టాస్క్ కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి, కొన్ని చిన్న మార్పులు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో ఆర్డీవో సురేష్, ఎమ్మార్వో ఆరిఫ్ ఉద్దీన్ , మున్సిపల్ కమిషనర్ మనోహర్, అధికారులు, మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి,తదితరులు మంత్రితో పాటు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కులను పరిరక్షించాలి

**– అమరవీరులకు నివాళులర్పించిన**

**మల్లి బాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు**



ఖమ్మం , కామేపల్లి, నేటి శుభోదయ ::: ప్రభుత్వ కార్యాలయాల లోనే కాకుండా ప్రైవేటు రంగాలలో పనిచేసే కార్మికులందరి హక్కులను పరిరక్షించాలని మల్లిబాబు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మేడే వేడుకలు గ్రానైట్, షెల్ఫ్ ల తయారీ, పెయింటింగ్, సుతారి, ఉపాధి హామీ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్,మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు తో కూడి మే డే జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం ఇదే రోజున అంటే 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం, న్యాయమైన వేతనాల కోసం, రోజుకు8పని గంటలు మాత్రమే ఉండాలని హే మార్కెట్లో జరిగిన శాంతియుత నిరసన కార్యక్రమంలో పెట్టుబడిదారులు జరిపిన కాల్పులు, ఉరిశిక్షల రక్తపాతంలో ఎందరో కార్మికులు అమరవీరులయ్యారని, ఈ ఉద్యమ ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులు హక్కుల ను కొంతమేరకు సాధించుకోవడం జరిగిందని, చారిత్రక ఘట్టం జరిగిన ఈ రోజున మేడే జరుపుకోవడం కార్మికుల ఆనవాయితీగా వస్తుందని, ఈ సందర్భంగా కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల కష్టాన్ని గుర్తించడం, వారి సమస్యలపై అవగాహన కల్పించడం ఈరోజు యొక్క ముఖ్య ఉద్దేశమని, కానీ నేటికీ ప్రైవేట్ రంగాలైన ప్రైవేట్ విద్యాసంస్థలు, ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేటు వస్త్ర దుకాణాలు, లాంటి తదితర ప్రైవేట్ సంస్థలలో పని చేసే కార్మికులకు శ్రమకు తగిన వేతనం రావడంలేదని, కార్పొరేట్ సంస్థలలో, పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రమదోపిడి జరుగుతున్నప్పటికీ, కార్మికుల హక్కులు పరిరక్షించాల్సిన లేబర్ అధికారులు చూసి చూడనట్లుగా ఉండడం దురదృష్టకరమని, ఇకనైనా ప్రభుత్వాలు కార్మికుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ శ్రీను భూక్యా రవి ధరావత్ ఉపేందర్, భానోత్ నందా, గుగులోతు బావ్ సింగ్, ధరావత్ రాము గుగులోతు నగేష్, ధరావత్ శివాజీ, భానోత్ మున్నా, బానోత్ రమేష్ ధారావత్ నాగేశ్వరరావు, భూక్య నాగేంద్రబాబు నాగరాజు శ్రీను, ఉపేందర్ శంకర్, సాయి,వీరన్న, మాధవ సతీష్ అనిల్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాకి ఈశ్వర్ ముదిరాజ్

**తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్**

**ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 01:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో వివిధ వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. మహేశ్వరం మాజీ ఉప సర్పంచ్ కర్రెల రాములు ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్. మహేశ్వరం గ్రామ పెద్దలు కావాలి చంద్రయ్య ముదిరాజ్. కానాపురం యాదయ్య. కర్రెల చిన్న చంద్రయ్య ముదిరాజ్. తదితరులు హాజరై నూతన అధికారులను ఆశీర్వదించారు

## రాజరాజేశ్వర స్వామి దివ్య ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :కొండాపూర్ మండవిలం మల్కాపూర్ గ్రామంలో శ్రీ పార్వతి మరకత రాజరాజేశ్వర స్వామి దివ్య ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి, గ్రామ ప్రజల సంక్షేమం కోసం స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, ఆలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, మాజీ గ్రామ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పవన్, దేవేందర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల వికారాబాద్ లో దోస్త్ ఆన్లైన్ వెబ్ ఆప్షన్స్ నమోదు ప్రక్రియ ప్రారంభం



వికారాబాద్ 01 మే నేటి శుభోదయ :ప్రభుత్వ డిగ్రీ కళాశాల వికారాబాద్ లో డిగ్రీలో ప్రవేశానికి మే 8 వ తారీకు వరకు వెబ్ ఆప్షన్స్ లో, దోస్త్ ఆన్లైన్ కోడ్ 12815 ద్వారా బి ఏ ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం ఉర్దూ మీడియం, బీఎస్సీ ఫిజికల్ సైన్స్, బిఎస్సి లైఫ్ సైన్స్ ఇంగ్లీష్ మీడియం, బీకాం కంప్యూటర్స్ ఇంగ్లీష్ మీడియం కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఎంపిక ప్రక్రియలో జాగ్రత్త వహించి విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్ నమోదు ప్రక్రియను మొదటి విడతలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రాధాన్యత ఇచ్చి సద్వినియోగం చేసుకోగలరని వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పీవీ గీతా లక్ష్మీ పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కెపిఎస్ యూనియన్ అధ్యక్షులు జెండా ఆవిష్కరణ ఎంఆర్ఎఫ్ గేటు ముందు

**అధ్యక్షులు కొత్తగొల్ల శేఖర్**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: శుక్రవారం మే డే ను పురస్కరించుకొని వీ=ఖీ గేటు ముందర ఖజాం యూనియన్ అధ్యక్షులు కొత్త గొల్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది. కార్మికుల సంక్షేమం గురించి కార్మిక శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకొని.ఎజాం యూనియన్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేయడం జరిగింది. నిరంతరం కార్మికుల సంక్షేమ కొరకు పనిచేస్తుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కెపిఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బోనాకుర్తి మల్లేశం. వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణ. క్రిష్ణ.శ్రీనివాస్ రాజు. విఠల్.వీరన్న.సత్యనారాయణ రెడ్డి. కిరణ్..నర్సింలు. రచయ్య స్వామి.జైపాల్. కార్మిక సోదరులు ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కార్మిక సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది



## ఏఐటీయూసీ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే



నేటి శుభోదయ మే 01 శేరి లింగంపల్లి :కొండాపూర్ డివిజన్లోమెహబూబ్ యూసుఫ్ ఆధ్వర్యంలో మే డే ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బోనాల మహేష్ లడ్డా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జీవన్, ఇస్మాయిల్, అజీమ్,బలరాం, తుకారాం, అఖిల్, ప్రసాద్, చందు, మజర్, అఫ్జల్, అప్సర్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బోనాల మహేష్ లడ్డామాట్లాడుతు కొండాపూర్ ఆటో యూనియన్ సభ్యులందరికీ అతి త్వరలోనే హెల్త్ కార్డు అందజేస్తామని హామీ ఇచ్చారు.

# డిగ్రీ ప్రవేశాలకు దోస్త్‌లో నమోదు ప్రారంభం

**మే 7లోపు నమోదు పూర్తి చేయాలని సూచన**




నేరెడ్ మెట్ , మే 1 :మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉన్న డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ద్వారా మొదటి దశ ప్రవేశాల కోసం నమోదులు ప్రారంభమైనట్లు కళాశాల అధికారులు తెలిపారు. విద్యార్థులు మే 7లోపు అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రవేశాల ఎంపిక సమయంలో 2090 కోడ్ కలిగిన మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకోవాలని కోరారు. ఈ కళాశాలలో బీఎస్సీ, బీకాం, బీఏ కోర్సులతో పాటు ఆధునిక అవసరాలకు అనుగుణంగా పలు ఆన్లైన్ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నట్లు దోస్త్ సమన్వయకర్త డా. అడవి రాజు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బండి రాజు మాట్లాడుతూ, ప్రవేశాల ప్రక్రియలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వేసవి సెలవుల్లో కూడా అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 9966911448, 9440867068, 9848574157, 9849575428, 8074797024 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.విద్యార్థులు చివరి తేదీకి ముందే నమోదు పూర్తి చేసి తమకు నచ్చిన కోర్సులను ఎంపిక చేసుకోవాలని అధికారులు సూచించారు.

## ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవానికి బిజెపి రాష్ట్ర నాయకులు కోవూరు సంగమేశ్వర్



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: సదాశివపేట మండలంలోని నిజాంపూర్ గ్రామంలో నిజాంపూర్ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోవూరు సంగమేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత మీకు నచ్చిన రంగాలలో నైపుణ్యత చూపెట్టాలని, గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. మూడు రోజులపాటు కొనసాగనున్న ప్రీమియర్ లీగ్ లో 10 టీం లు పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమంలో నిజాంపూర్ గ్రామ సర్పంచ్ తులసి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నర్సింలు, నిజాంపూర్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు బిజెపి సీనియర్ నాయకుడు సారా కృష్ణ, శ్రీకాంత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను సన్మానించిన : ఎమ్మెల్యే దొంతి



వరంగల్ ప్రతినిధి మే 01 (నేటి శుభోదయ): పదవ తరగతి ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులు ఇదే ఉత్సాహంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వద్దన్నపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ పరిధిలో శ్రీ చైతన్య పాఠశాలలో 2025-2026 పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి,అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు అభినందన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.మీరు సాధించిన ఈ పదవ తరగతి ఫలితాల్లో విజయం మీ కష్టానికి, ఉపాధ్యాయుల కృషికి మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనమని పేర్కొన్నారు.నర్సంపేట గడ్డపై విద్యా కుసుమాలు వికసించడం గర్వకారణమన్నారు. అనంతరం పదో తరగతిలో ప్రతిభ సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. తదితనంతారం ఉపాధ్యాయులు విద్యార్థులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. అదేవిధంగా శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ కె అమర్నాథ్ మాట్లాడుతూ.. పదవ తరగతి ఫలితాల్లో నర్సంపేట శ్రీ చైతన్య పాఠశాల ప్రభంజనం.....ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఈ అరవింద్ 587, పి లోకేష్ 587 మార్కులతో నర్సంపేట డివిజన్లోనే ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. వీరితో పాటు బి శివప్రసాద్ 584,బి శ్రీజ 582, కె మణి చందన 582,కే స్ఫూర్తి 581, పి హరిప్రియ 578, పి హర్షవర్ధన్ 576, పి మణికంఠ 573, వి మనశ్విత 571 మార్కులు సాధించారు. 43 మంది విద్యార్థిని విద్యార్థులలో 29 మంది 500కు పైగా మార్కులు సాధించడం తో పాటు 100% ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందని, అమర్నాథ్ తెలిపారు.ఈ విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ విద్యా శ్రీధర్,డీజీఎం చేతన్, ఏజిఎం పద్మాకర్, అకాడమిక్ కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, పాఠశాల డీన్ చిరంజీవి,సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా సంగారెడ్డి భరోసా సెంటర్ ఆధ్వర్యంలో చైల్డ్ సేఫ్టీ, బాలల రక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు



నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి: "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు తేది: 01.05.2026 నాడు సంగారెడ్డి భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ఐ బి చౌరస్తా, నర్సింగ్ కాలేజ్ ఆందోల్, జోగిపేట బస్ స్టాండ్ లో బాలల సంక్షేమం మరియు యువత అభివృద్ధి కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భరోసా కోఆర్డినేటర్ దేవలక్ష్మి మాట్లాడుతూ లింగ సమానత్వం పాటిస్తూ ఆడ, మగ తేడా లేకుండా సమానంగా చూడాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే సమస్యలను వివరించారు. అలాగే పోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ, ఇటువంటి కేసులను తీవ్రంగా పరిగణించి నిందితులకు కఠిన శిక్షలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మౌనం వీడి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తేనే బాధితులకు న్యాయం జరిగి, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో ఉపయోగపడే డయల్ 100, మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నంబర్లతో పాటు జిల్లా భరోసా సెంటర్ నెంబర్ 8712656773 ను తమ ఫోన్లలో సేవ్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాలలో నర్సింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ యాదమ్మ, కార్మిక సంఘాల నాయకులు, భరోసా సిబ్బంది, స్థానిక పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కే యం డి సి లో యోగా వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మంలో గల స్థానిక కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాలలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో యోగా వేసవి శిక్షణా శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించడం జరిగింది. యోగా చేయటం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. శరీరం చురుకుగా ఫ్లెక్సిబుల్ గా తయారవుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది మానసిక మానసిక ఒత్తిడి తగ్గి మనసు ప్రశాంతంగా ఉంటుంది. క్రమశిక్షణ పెంపొందును, శారీరక మానసిక దృఢత్వం పెరుగుతుందని ఈ యొక్క శిబిరానికి డైరెక్టర్స్ అయిన యెందవ రమేష్ (యోగాసన నేషనల్ జడ్జ్, నేషనల్ కోచ్) తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కోదండరావు (యోగ మాస్టర్ 14 సం.ల అనుభవం), కన్వీనర్ కమర్తపు గోపాల్ రావు జిల్లా యోగాసనం స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఖమ్మం, కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కోట అప్పిరెడ్డి, కే సీతారాములు ఇ.కిషోర్, ఎం.కోటేశ్వరరావు, ఎం సృజన, కె జ్యోతి, కల్పన తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో మొట్ట మొదటిసారిగా ఈ యోగా శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి ఉన్నవాళ్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరం 1 నుండి 15 వరకు ప్రతిరోజు ఉదయం 6-00 గం:-8-00 వరకు ఉంటుందని తెలియజేశారు.

## మీ నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఎదుటివారి కూడా ప్రమాదమే

**రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం**

**రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి**

**99 రోజుల ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాలు**




వనపర్తి జిల్లాచిన్నంబావి మండలం నేటి శుభోదయ: చిన్నంబావి మండల కేంద్రంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాలు చిన్నంబావి పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మేడే సందర్భంగా చిన్నంబావి మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న కార్మికులకు మే డే సందర్భంగా చిన్నంబావి పోలీస్ వారు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ జీవన్, సత్యనారాయణ మాట్లాడుతూ, వాహనదారులు సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. లైసెన్సు లేని డ్రైవింగ్ నేరమని సూచించారు. అనుభవం లేకుండా డ్రైవ్ చేసి ప్రమాదాలకు గురి కావొద్దు, బాధ్యతగల పౌరులుగా వ్యవహరించండి ట్రాఫిక్ నిబంధనలు పాటించండి. రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలకు గురికాకుండా ప్రయాణించండి. రహదారి భద్రత నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు సామాజిక బాధ్యతగా భావించాలని ఈ సందర్భంగా పోలీస్ వారు కోరారు. బైక్ రేసింగ్ లకు దూరంగా ఉండాలి మద్యం సేవించి వాహనాలు నడప రాదని సూచించారు. రహదారి భద్రత అనేది కేవలం వారోత్సవాలకే పరిమితం కాకుండా నిత్యజీవితంలో భాగంగా మారాలని ఈ సందర్భంగా వాహనదారులకు సూచించారు. ఫోన్ ద్వారా సైబర్ నేరగాళ్లు ఓటీపీలు అడిగితే ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. బాల్య వివాహాలు చేయకూడదని తెలిపారు. అలాగే గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాధాన్యత, మూఢనమ్మకాల నివారణ, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జీవన్, సత్యనారాయణ, పార్వతి, గౌస్, పిక్కిలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాల పెంపు...రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు

**డిజిటల్ అక్షరాస్యతతో భవిష్యత్తుకు బలమైన పునాది**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆధునిక సాంకేతిక శిక్షణ**




మంథని, మే-01, నేటి శుభోదయ:గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మంథని పట్టణంలో నిర్వహిస్తున్న "సూపర్ సమ్మర్" వేసవి శిబిరాన్ని మంత్రి శ్రీధర్ బాబు సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు.టి-ఫైబర్ సంస్థ, సూపర్ టీచర్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిబిరం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ ), రోబోటిక్స్ వంటి ఆధునిక రంగాలలో శిక్షణ అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను మంత్రి పరిశీలించారు. కంప్యూటర్ ప్రాథమిక నైపుణ్యాలు, ఏఐ భావనలు, రోబోటిక్స్ అనువర్తనాలలో విద్యార్థులు సాధించిన పురోగతిని అభినందించారు. గ్రామీణ ప్రాంతాలకు సాంకేతిక విద్యను చేరువ చేయడంలో టి-ఫైబర్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని మంత్రి పేర్కొన్నారు. వేగంగా మారుతున్న ప్రపంచంలో డిజిటల్ అక్షరాస్యత ఎంతో అవసరమని ఆయన అన్నారు. రోబోటిక్స్ విభాగంలో విద్యార్థులు రూపొందించిన మూన్ ల్యాండర్ నమూనాను మంత్రి గారికి వివరించారు. అంతరిక్ష పరిశోధనలో దీనికి ఉన్న ప్రాముఖ్యతను విద్యార్థులు వివరించగా మంత్రి అభినందించారు. డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం మంథని నుండి సుమారు 70 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొంటుండగా, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొత్తం 351 మంది విద్యార్థులు ఈ నెల రోజుల కార్యక్రమంలో నమోదు చేసుకున్నారు. రామగుండం, పెద్దపల్లి, సుల్తానాబాద్ ప్రాంతాలలో వారం రోజుల చొప్పున శిక్షణా తరగతులతో ఈ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, విద్యాశాఖ ప్రతినిధులు, కార్యక్రమ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా కార్మికులకు మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు



మంథని, మే-01,నేటి శుభోదయ:అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మంథని పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద శుక్రవారం నిర్వహించిన మేడే వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని, ముఖ్యంగా మున్సిపల్ కార్మికులు పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు.అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ సమాజ పురోగతికి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మంథని పట్టణంలో పనిచేస్తున్న కార్మికుల్లో ఇల్లు లేని వారికి గుర్తింపు ఇచ్చి, వారికి ఇందిరమ్మ ఇళ్లను అందించే ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తామని మంత్రి శ్రీధర్ బాబు గారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## పెంజర్ల గ్రామ బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభం

**బాటసారుల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా**

**మండే ఎండల్లో చల్లని సేవ; దాహం తీర్చడం దైవకార్యం**

**సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోల జగన్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 01 :వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రయాణికులు మరియు బాటసారుల సౌకర్యార్థం పెంజర్ల గ్రామ బస్టాండ్ ఆవరణలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ చలివేంద్రం ను శుక్రవారం ఏర్పాటు చేసి ప్రారంభించారు. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రజా సేవలో భాగస్వామ్యం ఈ సందర్భంగా ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ.. మండే ఎండల్లో ప్రజలు, ముఖ్యంగా బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికులు వివిధ గ్రామాలకు ప్రయాణించే వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజల అవసరాలను తీర్చడంలో పంచాయతీ యంత్రాంగం ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛమైన మరియు చల్లని తాగునీటిని ఇక్కడ నిరంతరం అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి గౌస్, వార్డు సభ్యులు ఆర్ రాములు, వేదంతా చారి, మంద మాధవి, కాటన్ రమాదేవి, ఆకనపల్లి మాధవి, దేశాల శారద, కటిక్కి మైబూజీ, కావలి శేఖర్ మరియు కారోబార్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వీరందరూ చలివేంద్రం నిర్వహణ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బందితో పాటు స్థానిక గ్రామస్తులు కూడా పాల్గొని సర్పంచుల సంఘం అధ్యక్షుల చొరవను అభినందించారు..

## ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా అంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :, సంగారెడ్డి ఆద్వర్యంలో మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు, మహిళా మరియు బాలల రక్షణపై అవగాహన కార్యక్రమాలు.. సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు, ఈ రోజు (01.05.2026) అంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో కాశీపూర్, కలివేముల, కొత్లాపూర్ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా




ఏహెచ్‌టీయూ ఎస్ఐలు యం.డి. లాల్ అహ్మద్, మాణిక్ రెడ్డి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, కార్మికుల దోపిడీ, లైంగిక దోపిడీ, ఈవ్ టీజింగ్, అవయవాల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాలలపై లైంగిక దాడులు, సైబర్ స్టాకింగ్, సైబర్ బులీయింగ్, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ ఎమర్జెన్సీ నంబర్లు 100, 112, మహిళల హెల్ప్‌లైన్ 1091 / 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 వంటి సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏహెచ్‌టీయూ సిబ్బంది మరియు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మే,2న నిర్వహించే నియోజకవర్గం స్థాయి సభలను విజయవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా,మే01(నేటి శుభోదయ):మే,2న నిర్వహించే నియోజకవర్గం స్థాయి సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు, ఆర్డీఓలు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గం స్థాయి సభలు సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ సూచన మేరకు,జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో పాఠశాల/మండల కార్యాలయం/బహిరంగ ప్రదేశం/ఏదైనా ఇతర అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు మండల స్థాయి సభలను ప్రారంభించాలని,నియోజకవర్గం స్థాయి సభలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని,మంత్రులకు,ఎంపీలు,ఎమ్మెల్సీలకు,ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని,సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించాలని,ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని,ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించాలని సూచించారు.ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ అభివృద్ధి పథకాల పై చర్చించాలని,నియోజకవర్గం స్థాయి సభలలో ఆర్డీఓలు,తహశీల్దార్,ఎంపిడిఓ,వార్డు సభ్యులు,సంబంధిత శాఖల అధికారులు,స్వయం సహాయక సంఘాల సభ్యులు,యువత,రైతులు,మహిళా సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు.మహిళలు వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని,ప్రదర్శన కోసం స్క్రీన్ మరియు ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని,వేసవి కాలం అయినందున త్రాగునీరు,నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గం స్థాయి సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు.అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి నియోజకవర్గం స్థాయి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)చంద్రా రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి,ఆర్డీఓలు,జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి,సిపిఓ సౌమ్య,జిల్లా అధికారులు,ఎంపిడిఒలు,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో నకిలీ (స్పూరియస్) విత్తనాల విక్రయాలను పూర్తిగా అరికట్టడం కోసం జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ సమావేశం




రంగారెడ్డి,మే 01(నేటి శుభోదయ):నకిలీ విత్తనాల నిర్మూలనపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం--ముఖ్యాంశాలు రంగారెడ్డి జిల్లాలో నకిలీ (స్పూరియస్) విత్తనాల విక్రయాలను పూర్తిగా అరికట్టడం కోసం జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించబడింది.రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యంగా ఉన్న "నకిలీ విత్తనాల రహిత రాష్ట్రం"సాధన దిశగా ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోబడ్డాయి.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ,పోలీసు శాఖ,సీడ్ కార్పొరేషన్లు (టి ఎస్ ఎస్ డి సి/టి ఎస్ ఎస్ ఓ సిఏ),రవాణా శాఖల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటయ్యాయి.జిల్లాలో 3 జిల్లా స్థాయి బృందాలు,6 డివిజనల్ స్థాయి బృందాలు,26 మండల స్థాయి బృందాలు పనిచేస్తున్నట్లు తెలియజేయబడింది.జిల్లాలో ప్రస్తుతం 474 రిటైల్ విత్తన దుకాణాలు,9 విత్తన ప్రాసెసింగ్ యూనిట్లు,224 లైసెన్సు కలిగిన విత్తన హోల్డర్లు ఉన్నారు.ముఖ్యంగా పత్తి,మిర్చి పంటలలో నకిలీ విత్తనాల సమస్య ఎక్కువగా ఉన్నందున,సీజన్ మొత్తం కఠిన తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించారు.నకిలీ విత్తనాలు అనగా లైసెన్సు లేని సంస్థలు తయారు చేసినవి,అనధికారికంగా విక్రయించబడినవి,సరైన లేబులింగ్ లేని ప్యాకెట్లు,గడువు ముగిసినవి,తక్కువ నాణ్యత గలవి అని నిర్వచించబడింది.ఈ సమస్యను అరికట్టేందుకు:

**టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా నిరంతర తనిఖీలు**

విత్తనాల నమూనాల సేకరణ,పరీక్షలు సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా నిందితులపై ఐపీసీ 420,ఈసీ యాక్టు 1955,సీడ్స్ యాక్టు ప్రకారం కేసులు నమోదు అలాగే రైతులకు అవగాహన కల్పించేందుకు..లైసెన్సు ఉన్న దుకాణాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలి.తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలి అనధికారిక విక్రేతల వద్ద కొనరాదు రైతు వేదికల ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి ఈ సమావేశంలో హెర్బిసైడ్ టాలరెంట్ పత్తి విత్తనాలపై కూడా చర్చించబడింది.ఈ విత్తనాలు కేంద్ర ప్రభుత్వం ఆమోదించని జన్యుమార్పిడి (జిఎం) విత్తనాలు కావడంతో వాటి సాగు చట్ట విరుద్ధమని,పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం శిక్షార్హమని తెలిపారు.గ్లైఫోసేట్ వంటి రసాయనాల వినియోగం ఆరోగ్యానికి,పర్యావరణానికి హానికరమని హెచ్చరించారు. చివరిగా,నకిలీ విత్తనాల నిర్మూలనకు కఠిన చర్యలతో పాటు రైతుల సహకారం కూడా అత్యవసరమని అధికారులు పేర్కొన్నారు.



## మేడే స్పూర్తితో 4 లేబర్ కోడ్ ల రద్దుకై ఉద్యమిద్దాం

**సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ రాజు పిలుపు**

**మంచి అగ్రిమెంట్ కై కార్మికులను ఐక్యం చేద్దాం..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 01 :మేడే వారోత్సవాలను పురస్కరించుకొని ఈరోజు నాట్కో ఫార్మా కెమికల్ డివిజన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కంపెనీ గేటు ముందు సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం యూనియన్ ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ రాజు మల్లేష్ గౌడ్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన 140వ మేడేను పోరాట దీక్షా దినంగా పాటించాలని. 140 సంవత్సరాల క్రితం 1886 మేలో చికాగోలో కార్మికవర్గానికి 8 గంటల పనిదినం కావాలని డిమాండ్ చేస్తూ హే మార్కెట్ కార్మికులు ప్రదర్శన చేశారు. ఆ ప్రదర్శనపై పోలీసులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు కార్మిక నాయకులు రక్తతర్పణం చేశారు. అయినప్పటికీ ఆనాటి పెట్టుబడిదారులు వారి డిమాండ్లను అమలు చేయలేదు. 1917 నవంబర్ 7న కామ్రేడ్ లెనిన్ నాయకత్వంలో రష్యాలో విప్లవం విజయవంతమై కార్మిక రాజ్యం ఏర్పడింది. అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికులకు 8 గంటల పనిదినాన్ని మొదటగా తీర్మానించి, అమలు చేసింది. కార్మిక సంక్షేమ రాజ్యం సోవియట్ రష్యాలో ఏర్పడింది. దాని ప్రభావంతో ప్రపంచ పెట్టుబడిదారీ వర్గం అమలుచేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. 1919లో లీగ్ ఆఫ్ నేషన్స్ 42 దేశాలతో అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎస్ఓ) ఏర్పడి 8 గంటల పని దినం ప్రకటించింది. ప్రస్తుతం 187 సభ్య దేశాలుగా ఉన్నాయి. భారతదేశంలో స్వాతంత్రం తర్వాత 1948 ఫ్యాక్టరీల చట్టం ద్వారా 8 గంటల పనిదినం అమల్లోకి వచ్చింది. 1991లో సోవియట్ సోషలిస్ట్ రష్యా కూలిపోవడం, ప్రపంచ పెట్టుబడిదారీ వర్గం, సామ్రాజ్యవాద దేశాలు నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు, ప్రపంచ బ్యాంకు అదేశిత ఎల్పిజి విధానాల అమలు ద్వారా కార్మికవర్గం శతాబ్దాలుగా పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను హరించి శ్రమదోపిడీ చేస్తున్నాయి. సంపదను పెంచుకుంటున్నాయి. ఒకవైపు సంపద కేంద్రీకరించబడి శతకోటీశ్వరులు బలిసిపోతుంటే, ప్రజలు పేదరికం నుండి కదు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. కార్మిక హక్కులు కాలరాయబడుతున్నాయి. భారతదేశంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం సులభతర వ్యాపారం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) పేరుతో అంబానీ, అదాని వంటి పెట్టుబడిదారులు నిరాటంకంగా దేశ సంపద, కార్మిక శ్రమను దోచుకోవడానికి ఏ ఆటంకాలు ఉండకుండా చేయటానికి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చింది. ఐఎస్ఓ తీర్మానాన్ని కూడా తుంగలో తొక్కి ఫ్యాక్టరీల చట్టం-1948ను మింగేసి వృత్తిపర భద్రత, ఆరోగ్యం, వర్కింగ్ కండీషన్స్ కోడ్- 2020 ద్వారా కార్మికులను 12 గంటల వరకు పని చేయించుకునే అవకాశం మోడీ కల్పిస్తున్నాడు. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, ఎల్ ఉ టి సుబ్రహ్మణ్యం వంటి వారు లాభాపేక్షతో తృప్తి చెందక 12 నుంచి 18 గంటలు పని దినంతో పాటు సెలవు లేకుండా పని చేయాలని కోరుతున్నారు. ఈ కోడ్లు కార్మిక సంఘాలు ఏర్పడకుండా, ఉన్న సంఘాలు పోరాడకుండా చేయడం, ఉద్యోగ భద్రత లేకుండా చేయడం, పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ (ఎఫ్టిటిఇ) నియామకాలకు అవకాశం కల్పించడం, సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నాయి. తెలంగాణలోని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 8 గంటలకు బదులు 10 గంటల వరకు కార్మికులను పనిచేయించుకోవచ్చని వ్యాపారులకు అనుకూలంగా కార్మికుల శ్రమను దోచుకోవడానికి అవకాశం కల్పిస్తూ జీఓ నెం.282ను తీసుకొచ్చింది.ఈ నాలుగు లేబర్ కోడ్లు పూర్తిగా అమలులోకి రాకముందు ఇప్పటికే నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్సీఆర్), ఢిల్లీ, నోయిడా పరిసర ప్రాంతాల్లోని పరిశ్రమలలో పని చేస్తున్న 50 వేల మంది కార్మికులు కనీస వేతనాలు, 8 గంటల పనిదినం, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు అమలు కాని పరిస్థితుల నేపథ్యంలో సమ్మె చేస్తున్నారు. సిఐటియు వారి పోరాటానికి అండగా నిలుస్తుంది. హర్యానా, ఉత్తరప్రదేశ్లోని బిజెపి ప్రభుత్వాలు కార్మిక చట్టాలు అమలు చేయాల్సిందిపోయి, కార్మిక పోరాటాన్ని అణచివేయడానికి వందలాది మంది కార్మికులను, నాయకులను నిర్బంధించింది. మరో 100 మంది సిఐటియు, సిపిఎం నాయకులు, కార్యకర్తలను అరెస్టులు చేసింది. అయినప్పటికీ కార్మికులు మొక్కవోని దీక్షతో పోరాడుతున్నారు. వారికి సిఐటియు అండదండలు అందిస్తుంది.అందుకే ఈసారి జరిగే 140వ మేడేను నాలుగు లేబర్ కోడ్లు రద్దయ్యేంతవరకు పోరాట దీక్షా దినంగా కార్మిక వర్గం పాటించి,లేబర్ కోడ్ల ప్రమాదాన్ని కార్మికుల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని, రాబోయే కాలంలో ఐక్య పోరాటాలు కార్మిక వ్యతిరేక విధానాలను లను వెనక్కి నెట్టే విధంగా కార్మికులు పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందిగామ సిఐటియు మండల కన్వీనర్ నర్సింలు, హరికుమార్ , శ్రీశైలం, కీర్యా , కోటేశ్వరరావు ,గణేష్, శ్రీకాంత్ సతీష్ పరమేష్, వెంకట్రావు ,మల్లేష్, ఆలీ, యాదగిరి, శంకర్ ,యాదయ్య, రాంచందర్ , ఎల్లప్ప,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఆర్ చౌరస్తా--రామయ్యగూడ రోడ్డుపై ప్రాణాలతో ఆటలు

**ఓపెన్ డ్రైనేజీలపై అధికారుల నిర్లక్ష్యం**

**మున్సిపల్ కమిషనర్ కి తెలియజేసినా స్పందించని అధికార యంత్రాంగం**

**ఆవేదన తెలియ జేసిన బి ఆర్ ఎస్ నాయకుడు నాగారం వినోద్ కుమార్**





వికారాబాద్ మే 01 నేటి శుభోదయ: వికారాబాద్ పట్టణంలో బీజేఆర్ చౌరస్తా నుండి రామయ్యగూడకు వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదాలకు కేంద్రంగా మారింది. రోడ్డుపై ఉన్న డ్రైనేజ్ మోరీలకు పైకప్పులు లేకపోవడంతో ప్రజలు ప్రాణభయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా అస్సాం బేకరి వద్ద పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. ఎప్పుడు ఏ,బైక్, కారు లేదా పాదచారి మోరీలో పడతారో తెలియని ప్రమాదకర పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు జరిగినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. ప్రతిరోజూ ఇదే మార్గంలో ప్రయాణించే మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యను చూసినట్టే చూసి పట్టించుకోకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ఇప్పటికే ఈ సమస్యను బీఆర్ఎస్ 29వ వార్డు నాయకుడు నాగారం వినోద్ కుమార్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన కనిపించలేదు. పిండి గిర్నిల మధ్య ఉన్న మోరీలో ఒక వ్యక్తి పడిపోవడంతో ఆ ప్రాంతంలో మాత్రమే తొందరపాటు చర్యగా మోరీని మూసివేశారు. అయితే బీజేఆర్ చౌరస్తా వద్ద మరియు అస్సాం బేకరి సమీపంలో ఉన్న ప్రమాదకర ఓపెన్ మోరీలు మాత్రం ఇప్పటికీ అలాగే ఉన్నాయి.ప్రజల ప్రాణాలు పోయిన తర్వాతే స్పందించే విధానం ఎందుకు అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.



ఎలాంటి పెద్ద ప్రమాదం జరిగే ముందు వెంటనే చర్యలు తీసుకుని డ్రైనేజీ మోరీలకు పైకప్పులు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఈ నిర్లక్ష్యానికి బాధ్యులు ఎవరు అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ జావిద్ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుంది



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కాంగ్రెస్ నాయకుడు ఎస్ డి జావిద్ కుటుంబాన్ని శుక్రవారం జావిద్ స్వగృహం నందు రెడ్ హిల్స్ నందు పరామర్శించిన బాలాజీ నాయక్ ట్రైబల్ వెల్ఫేర్ స్టేట్ చైర్మన్ , వైస్ చైర్మన్ ఆదివాసి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కిరణ్ మూగ బాసవా నేషనల్ జనరల్ సెక్రెటరీ ఆఫ్ ఆర్ జి పి ఆర్ ఎస్ స్టేట్ సీనియర్ కాంగ్రెస్ లీడర్ నాగు బండి రాంబాబు, సిటీ ప్రెసిడెంట్ నాగశీర్ల దీపక్ చౌదరి, డిస్టిక్ మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ దొబ్బల సౌజన్య, డిస్టిక్ కాంగ్రెస్ లీడర్ బాలాజీ నాయక్, మైనార్టీ సెక్రెటరీ బాబా, అరుణ్, రబ్బాని, డిస్టిక్ సెక్రెటరీ ముక్కర అలీ ఖాన్, ఉపేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చనిపోయిన జావీద్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకోవాలని వారి కుటుంబానికి తగిన పదవి ఇచ్చి జావీద్ కి తగినంత సహాయం చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా అంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్

**నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :, సంగారెడ్డి ఆద్వర్యంలో**

**మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు, మహిళా మరియు బాలల రక్షణపై అవగాహన కార్యక్రమాలు..**




ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు, ఈ రోజు (01.05.2026) అంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో కాశీపూర్, కలివేముల, కొత్లాపూర్ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏహెచ్‌టీయూ ఎస్ఐలు యం.డి. లాల్ అహ్మద్, మాణిక్ రెడ్డి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, కార్మికుల దోపిడీ, లైంగిక దోపిడీ, ఈవ్ టీజింగ్, అవయవాల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాలలపై లైంగిక దాడులు, సైబర్ స్టాకింగ్, సైబర్ బులీయింగ్, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ ఎమర్జెన్సీ నంబర్లు 100, 112, మహిళల హెల్ప్‌లైన్ 1091 / 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 వంటి సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏహెచ్‌టీయూ సిబ్బంది మరియు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐక్యతకు నిదర్శనం మేడే షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 01:కార్మికుడు తన చెమట చుక్కలను,రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం మేడే కార్మికుల ఐక్యత,పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీలో భావన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కర్రోళ్ల నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కార్మిక వర్గానికి ప్రత్యేకంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా ప్రభుత్వ పాలనలో కార్మిక వర్గ స్పూర్తితో ముందుకు వెళుతున్నట్టు పేర్కొన్నారు.తమ ప్రభుత్వ పాలనలో కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని స్పష్టం చేశారు.శ్రామికులే తమ ప్రభుత్వ అభివృద్ధిలో అసలైన భాగస్వాములని..రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని ఎమ్మెల్యే చెప్పారు.ఈ సందర్భంగా కార్మికులకు లేబర్ కార్డులు ఎమ్మెల్యే శంకర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాజు, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్,మాజీ సర్పంచులు కావలి కృష్ణ,జగన్,షాద్ నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందారి శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,నరసింహారెడ్డి,శివ, సుమన్,భవన కార్మిక సంఘం నాయకులు జాఫర్, రామచంద్రయ్య, ఇస్తారి, యాదయ్య,నర్సింహా,జగన్, కోటేశ్వరరావు,రమేష్,శేషగిరి, వెంకటయ్య,రఘువరెడ్డి,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బేతాళుని కాళ్లపై..

ఒక చెట్టు మీద
పది కాకులున్నాయి
తుపాకీతో
ఒక కాకిని పేల్చివేస్తే
ఇంకెన్ని కాకులుంటాయి
ఇది బ్యాంకు వాని ప్రశ్న

ఆదానీలు
అంబానీలు
బ్యాంకుల
అప్పులెగ్గొట్టి
పారిపోయినప్పుడు
ఆ కాకులు మాత్రం
ఎందుకుంటాయి
ఇది ప్రజల సందేహం

సోదరి తనువు చాలించింది
ఆమె బ్యాంకు ఎకౌంటులోని
డబ్బులను తనకివ్వాలని
ప్రాధేయపూర్వకంగా
వినయపూర్వకంగా
బ్యాంకర్ ను వేడుకున్నాడు
ఓ అమాయకుడైన ఆదివాసీ

బ్యాంకర్ కసురుకున్నాడు
విసురుకున్నాడు
కళ్ళు చిట్లించి
చిరాకుగా పరాకుగా
నీ అక్క చచ్చిందో బతికిందో
నాకనవసరం
చస్తే రుజువు తీసుకురా
నీ అక్క డబ్బులు
నీ మొఖాన కొడతానన్నాడు

అంతే విసురుగా
ఆ ఆదివాసీ
పట్టువదలని విక్రమార్కుడిగా
మారిపోయాడు
చక చకా బయలుదేరాడు
అక్క సమాధిని తవ్వాడు
సోదరి అస్తిపంజరాన్ని
భుజంపై వేసుకున్నాడు

బేతాళుడు ఆవహించిన శవాన్ని
విక్రమార్కుడు భుజంపై వేసుకోగా
ఈ ఆదివాసి జీతూ ముండా
సోదరి అస్తిపంజరాన్ని భుజంపై వేసుకొని
గ్రామీణ బ్యాంకుకు బయలుదేరాడు

ఇదిగో తన సోదరి
అస్తిపంజరమంటూ
బ్యాంకర్ ముందు
అస్తిపంజర సాక్ష్యాన్ని ప్రవేశపెట్టాడు

బ్యాంకర్ కు
ముచ్చెమటలు పట్టాయి
గడగడా ఒణికిపోయాడు
ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని
అస్తిపంజరాన్ని ఆవహించిన
బేతాళుని కాళ్లపై పడ్డాడు
నా తలను మాత్రం
వెయ్యి ముక్కలు చేయవద్దంటూ
వేడుకుని ప్రాధేయపడుతూ
మొరపెట్టుకున్నాడు

కట్టెకోల చిన నరసయ్య
9951260316.

## రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి

**యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో ప్రమాదం.ఆగివున్న లారీని అతివేగంగా డికొటడడంతో ఘోరప్రమదం. ప్రమాదంలో గాయపడి మహిళకు శంషాబాద్ ట్రి డెంట్ ఆస్పత్రిలో చికిత్స.**



రాజేంద్రనగర్,మే01(నేటి శుభోదయ):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సమీపంలోని నెహ్రూ అంతర్జాతీయ విమానాశ్రయ మార్గంలో గల ఔటర్ రింగ్ రోడ్ పై శుక్రవారం మధ్యాహ్నం ఒక ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ప్రయాణికులతో వెళ్తున్న ఓ కారు అదుపుతప్పి ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.ఈ ప్రమాద ధాటికి కారులో ప్రయాణిస్తున్న ఏడుగురిలో ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా,మరో మహిళ తీవ్రంగా గాయపడింది.అయితే మృతులంతా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.అయితే ప్రస్తుతానికి హైదరాబాద్లో నివడిస్తున్నట్లు సూచించారు.ఈ సందర్భంగా పోలీసులు అందించిన ప్రాథమిక సమాచారం ప్రకారం..ఈ ప్రమాదం ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్ 16 సమీపంలో జరిగింది.రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఒక భారీ లారీని,వెనుక నుంచి అత్యంత వేగంగా దూసుకొచ్చిన కారు బలంగా ఢీకొట్టింది.ఢీకొన్న వేగానికి కారు లారీ వెనుక భాగంలోకి పూర్తిగా దూసుకుపోయి ఇరుక్కుపోయింది.దీంతో కారు పైభాగం పూర్తిగా నలిగిపోయి నుజ్జునుజ్జు అయ్యింది.కారులోని ప్రయాణికులకు బయటకు వచ్చే అవకాశం కూడా లేకుండా పోవడంతో,ఆరుగురు వ్యక్తులు సంఘటనా స్థలంలోనే విగతజీవులుగా పడి ఉన్నారు.మృతుల్లో ఇద్దరు మహిళలు,ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు సమాచారం.అయితే ప్రమాద సమయంలో కారులో ఏడుగురు ఉన్నట్లు సమాచారం.ప్రస్తుతం ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ ఉన్న వాహనదారులు,స్థానికులు పోలీసులకు సమాచారాన్ని అందించారు.సమాచారం అందుకున్న శంషాబాద్ పోలీసులు తమ బృందంతో తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.లారీ కింద ఇరుక్కుపోయిన కారును బయటకు తీయడం పోలీసులకు సవాలుగా మారింది.భారీ క్రేన్ల సహాయంతో కారును వెలికితీసి,లోపల ఉన్న మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిర్వహించడం కోసం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తీవ్రంగా గాయపడిన మహిళాను అత్యవసర చికిత్స నిమిత్తం శంషాబాద్ ట్రీ డెంట్ ఆసుపత్రిలో చేర్పించారు.







## ఉత్తమ ఫలితాలు సాధించిన త్రివేణి విద్యార్థులను పీఏసీ చైర్మెన్ అరికపూడి గాంధీ అభినందనలు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మదీనాగూడ త్రివేణి విద్యాసంస్థలోని పదో తరగతి విద్యార్థులు మనస్విని 585, హర్షిత 585, పూజిత 584, ఆదిత్య సాయి 583, 17 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 550 పైగా మార్కులతో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులలు శుక్రవారం రోజు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మెన్ అరికపూడి గాంధీ అభినందించారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులకు శాలువాతో సత్కరిశీచి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు త్రివేణి స్కూల్ యాజమాన్యం డాక్టర్ వీరేంద్ర చౌదరి విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దుతారని, వారి కమిట్మెంట్ కి నిదర్శనం ఈ ఫలితాలని తెలిపారు. ముందు ముందు ఇదే తరహాలో విజయడంఖా మోగించాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో సిఆర్ఓ సాయి నరసింహారావు, ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసన్న , హాస్టల్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రావు, ఏసిఆర్ఓ నరేష్, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నడిగడ్డ తాండ గిరిజనసంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా సభవత్ హన్మ నాయక్



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. : మియాపూర్ డివిజన్ లో నడిగడ్డ తండా గిరిజన సంక్షేమ సంఘం , వర్కింగ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు కార్యవర్గం సమావేశమై, గత ఎన్నో సంవత్సరాల నుండి తాండ నిర్మాణం,అభివృద్ధిలో భాగస్వామి నీతి నిజాయితీగా పనిచేస్తున్న సభావత్ హన్మ నాయక్ హాల్ ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది.నూతనంగా ఎన్నికైన నడిగడ్డ తాండ గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు సభావత్ హన్మ నాయక్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను చైతన్యపరిచి కలుపుకొని, పూర్తిస్థాయి కమిటీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొని నడిగడ్డ తాండ నెలకొన్న సమస్యలను పరిష్కారం కొరకు కృషి చేస్తానని, అలాగే నన్ను అధ్యక్షునిగా ఎంపికలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశం నడిగడ్డ తాండ వర్కింగ్ కమిటీ సభ్యులు నేనావత్ దేవా నాయక్, మద్దిలేటి, లక్పతి నాయక్ ఆధ్వర్యంలో జరిగింది.



## ఆకతాయిల ఆగడాలకు చెక్.. సైలెన్సర్లు మార్పు చేసిన వాహనాల సైలెన్సర్లు సీజ్



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: సైలెన్సర్లు మార్పు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు.. : బైక్ సైలెన్సర్లు మాడిఫై చేసి పెద్ద శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు మరియు సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ గారి ఆదేశానుసారం ఈ రోజు పటాన్ చెర్వు పట్టణంలో పటాన్‌చెరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అశోక్, ఎస్ఐ ఆంజనేయులు, సిబ్బందితో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తూ శబ్ద కాలుష్యం కలుగజేస్తున్న 07-వాహనదారులను గుర్తించి, మోటర్ వెహికిల్ చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. అలాగే అట్టి వాహనాలకు అమర్చిన మాడిఫైడ్ సైలెన్సర్లను తొలగించడం జరిగింది. వాహనదారులు ఎవరైనా మాడిఫైడ్ సైలెన్సర్లు ఉపయోగిస్తూ పట్టణ ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా శబ్ద కాలుష్యం సృష్టిస్తే సహించబోమని, అట్టి వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పటాన్‌చెరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అశోక్ తెలియజేశారు.




## కనుల పండుగగా క్రికెట్ టోర్నమెంట్



**విజేతలకు బహుమతులను అందజేసిన డీసీపీ ఎస్.శ్రీనివాస్**

క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ ద్వారా రాజేంద్రనగర్ జర్నలిస్టులు క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్న విధానం అభినందనీయమని డీసీపీ ఎస్.శ్రీనివాస్ ప్రశంసించారు.క్రీడలు మానసికల్లాసాన్ని కలిగించడమే కాకుండా వ్యక్తుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని మరింత పెంపొందిస్తాయని ఆయన అన్నారు.క్రీడా పోటీలను నిర్వహించడం వంటి మంచి పనులు చేస్తున్న జర్నలిస్టులకు తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్,అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు, రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్, దేవాదాయశాఖకు చెందిన శ్రీనివాస్ గౌడ్,సీనియర్ జర్నలిస్టు మ్యాడమ్ మధుసూదన్ ,జర్నలిస్టులు నాయకులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



**జర్నలిస్టుల క్రీడా స్ఫూర్తి భేష్.. రాజేంద్రనగర్ డీసీపీ ఎస్.శ్రీనివాస్. రాజేంద్రనగర్ జర్నలిస్టులు ఆదర్శం.. తోకల శ్రీనివాస్ రెడ్డి**

రాజేంద్రనగర్, నేటి శుభోదయ ప్రతినిధి: ఒక వైపు సన్ లైట్..మరోవైపు ఫ్లడ్ లైట్స్...పచ్చిక బయలు..ఆహ్లాదకరమైన వాతావరణంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం కన్నుల పండుగ జరిగింది. శివరాంపల్లిలోని విజయానంద్ స్టేడియం వేదికగా జరిగిన ఈ టోర్నమెంట్ ఉదయం 6గంటల నుంచి రాత్రి పొద్దుపోయే వరకు రసవత్తరంగా సాగాయి. ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో గద్దె యాదగిరి టీం ఘనవిజయం సాధించింది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గద్దె యాదగిరి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యారు.ద్వితీయ బహుమతిని వర్కాల చందు టీమ్ గెలుచుకున్నారు. మైలార్ దేవులపల్లి తాజా మాజీ కార్పొరేటర్ బీజేపీ సీనియర్ నాయకుడు తోకల శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఉదయం జ్యోతి వెలిగించి టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు.







## ప్రపంచ కార్మికులారా ఏకంకండి

**పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప సమ సమాజ నిర్మాణమే కార్మిక వర్గల క్ష్యం:ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు.**



రాజేంద్రనగర్,మే01(నేటి శుభోదయ):అంతర్జాతీయ కార్మిక దినం మేడే ఉత్సవాలు శంషాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని నినదిస్తూ సాగిన పోరాటాన్ని గుర్తుచేసుకొని సమ సమాజ నిర్మాణం కోసం కార్మిక వర్గం పోరాడాలి అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు.సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి అధ్యక్షతన జరిగిన మేడే కార్యక్రమానికి పర్వతాల ముఖ్యఅతిథిగా పాల్గొని జండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ నాడు అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చిందించిన రక్తంతో ఎరిపెక్కిన ఎర్రజెండాలు చేత పట్టుకొని ప్రపంచవ్యాపితంగా కార్మికులు ఏకమై పోరాడి పని గంటల చట్టాలను కనీస వేతనాలను ఇతర మౌలిక చట్టాలను సాధించారని ఆయన గుర్తు చేశారు.ఆనాటి పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోడ్లను తెచ్చి వాటిని నిర్వీర్యం చేశారని ఆయన విమర్శించారు.కార్మిక చట్టాలను సాధించుకోవడానికి నాలుగు లేబర్ కోట్లను రద్దు చేసేవరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.మేడే దినాన్ని పోరాటాల దినంగా మార్చి భవిష్యత్తు ఉద్యమాలను నిర్వహించాలని ఆయన తెలిపారు.శంషాబాద్ మండల కేంద్రంలో నర్రగిరి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండాను మేడే ఉత్సవాలను నిర్వహించారు రాళ్లగూడ రోడ్డు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభు ఆధ్వర్యంలో కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన మేడే ఉత్సవాలు జరిగాయి.ఈ మేడే కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి,మండల పార్టీ కార్యదర్శి నర్రగిరి,ఏఐటీయూసీ మండల కార్యదర్శి జిలకర రాజు,నరేష్ నాయక్,శీను,రాజేందర్ గౌడ్,రైతు సంఘం నాయకుడు బద్దం శివారెడ్డి చారి,కార్మికులు పాల్గొన్నారు.

## శ్రమ లేనిది సంపద లేదు -కార్మికుల శ్రమను గౌరవిద్దాం. కొండా సురేఖ



వరంగల్ ప్రతినిధి : మే 01 నేటి శుభోదయ: సంపదకు మూలం శ్రమియని శ్రమను అందరు గౌరవించాలని తెలంగాణ రాష్ట్రం మంత్రి కొండా సురేఖ అన్నారు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ హమాలి యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన 140వ మేడే వేడుకల్లో ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ విచ్చేసి జెండాను ఆవిష్కరించి కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు బోగి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కార్మికులను ఉద్దేశించి మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సమాజంలో సంపదకు మూలమే శ్రమని శ్రమ లేనిది సంపద లేదని కావున సమాజాభివృద్ధిలో కార్మికుల శ్రమ ఎంతో కీలకమైందని కార్మికుల శ్రమను గుర్తించాలని, గౌరవించాలని కొనియాడారు. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్ హమాలి కార్మికులకు విశ్రాంతిభవనము మరియు రెగ్యులర్గా డాక్టర్ చెక్ అప్ గ్రేన్ మార్కెట్ నుంచి రోజు డాక్టర్లు వచ్చే విధంగా అలాగే ఇప్పటివరకు ప్రతినెలా ఇచ్చే 25 వేల తో పాటు అదనంగా ఇంకో 25 వేలు కలిపి మొత్తం 50 వేల రూపాయలు ప్రతినెల మందులకు మంజూరు చేస్తామని అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కు, మరియు మార్కెట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు అలాగే కార్మికులకు ఎలాంటి బీమా పథకాలు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు మరియు చనిపోయినప్పుడు వారి కుటుంబాలకు సపోర్టు లేకుండా ఇబ్బంది పడుతున్నారని ఈ క్రమంలో పోస్ట్ ఆఫీస్ నుంచి అసంఘటిత కార్మికులకు రూ" 549 తో ప్రమాద బీమా సౌకర్యం ఉందని, ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని మార్కెట్ పరిధిలో పనిచేస్తున్న 1325 మంది అమాలి కార్మికులకు మొత్తం బీమా రూపాయలు కూడా మార్కెట్ భరిస్తుందని అందరి కార్మికులకు బీమా సౌకర్యాన్ని మార్కెట్ ఆఫీసు నుంచి చెల్లించి అందరికీ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. అలాగే కార్మికులకు విశ్రాంతి తీసుకునేందుకు మరియు భోజనాలు చేయడానికి 60 లక్షల రూపాయలతో మున్సిపాలిటీ నుంచి కమ్యూనిటీ హాల్ ను సాంక్షన్ చేయించామని టెండర్ ప్రాసెస్ లో ఉందని త్వరలో ఆ కమ్యూనిటీ హాల్లో కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు కార్మికులందరూ యూనిటీగా ఉంటూ మేడే స్ఫూర్తితో ఐక్యంగా తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్మికులకు ఎల్లవేళలా ప్రభుత్వం అలాగే మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ సంధ్యారాణి,ఆర్డీవో సుమ, మార్కెట్ సెక్రటరీ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్,కార్పొరేటర్లు చింతాకుల అనిల్ సోమిశెట్టి ప్రవీణ్ పల్లం పద్మ రవి, ముసక మల్ల అరుణ సుధాకర్, భోగి సువర్ణ సురేష్,

## రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపనలో

### ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

**ఆలయంలో ప్రత్యేక పూజలు అమ్మవారి ఆశీస్సులు ప్రజల పై ఉండాలని ఆకాంక్ష**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 01 నేటి శుభోదయ :నిజామాబాద్ రూరల్ మండలం మాధవ్ నగర్ (పాంద్రా) లో గౌడ సంఘం,గ్రామస్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు.ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ నిర్మాణంలో కృషి చేసిన గౌడ సంఘం,గ్రామస్తులను అభినందించారు.ప్రజలంతా ఐక్యంగా ఉంటూ..జీవితంలో ఆధ్యాత్మిక భావనను అలవరుచుకోవాలని తెలిపారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజల పై ఉండాలని,నియోజవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.అటు ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతం పలికారు.ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యేను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయరెడ్డి, మోపాల్ సాయరెడ్డి, ఉమ్మాజి నరేష్, తరుణ్, మునిపల్లి సాయి రెడ్డి,ఫిషరీస్ శ్రీనివాస్,ఆకాశ్ రెడ్డి,గ్రామ గౌడ సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యాదగిరి గౌడ్,వేణు గౌడ్,బాల్ రాజ్ గౌడ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## - ఎరుపెక్కిన ఎదులాపురం- వరంగల్ క్రాస్ రోడ్డులో

## జెండాను ఆవిష్కరించిన సిపిఐ జాతీయ నాయకుడు నారాయణ



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ మండలంలోని ఎదులాపురం మున్సిపాలిటీ 141 వ (అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం) మే డే సందర్భంగా శుక్రవారం ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. ఇక్కడి సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా తొలుత 28వ వార్డులోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల దండి భాస్కర్ సర్కిల్ పైలాన్ వద్ద ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జాతీయ నాయకుడు కే. నారాయణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చికాగో నగరంలో కార్మికుల పోరాటాలకు చిహ్నంగా ఎర్రజెండా అవతరించిందని, అప్పటి నుంచి నేటి వరకు కార్మిక హక్కుల కోసం ఇది ప్రేరణగా నిలుస్తోందన్నారు. మే డే కార్మికుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. వరంగల్ క్రాస్ రోడ్డులో ప్రారంభమైన ర్యాలీ శ్రీరామ్నగర్, మారుతీనగర్, ఆదిత్యనగర్, ఎదులాపురం మీదుగా సత్యనారాయణపురం చేరుకుని, అక్కడి నుంచి ఇందిరమ్మ కాలనీ మీదుగా చిన్న తండా వద్ద ముగిసింది.చిన్న తండాలో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. అలాగే పలు కూడలిలో ఏర్పాటు చేసిన జండాలను పలువురు నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు బానోతు రామ్ కోటి, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, ఐ ఏ ఎల్ జాతీయ సమితి సభ్యుడు ఓరుగంటి శేషగిరి, కౌన్సిలర్లు దండి రంగారావు, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, దండి శ్రీజ,28, 29, 30, 32, 25 డివిజన్ల సిపిఐ సెక్రటరీలు వెంపటి రాము, లగిశెట్టి రమేష్, బియ్యాల రాజు, నాగరాజు, మున్సిపాలిటీ నాయకులు, ఏఐవైఎఫ్ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మే డే సందర్భంగా కార్మిక లోకానికి

## ఆకుల గాంధీ శుభాకాంక్షలు



ఖమ్మం అర్బన్, నేటి శుభోదయ ::: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం "మే డే"సందర్భంగా కార్మిక,శ్రామిక లోకానికి మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి చెమట చుక్కకు విలువ ఉందని, మీ కృషితో మీకు మరింత గౌరవం దక్కాలని,గొప్ప విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.సమాజాన్ని ముందుకు నడిపించే ప్రతి కార్మికుడికి, ఆనందం,ఆరోగ్యం కలగాలన్నారు.శ్రమే విజయానికి మార్గమని, కార్మికులు, శ్రామికుల జీవితాలు, వారి కుటుంబాలలో ఎల్లప్పుడూ వెలుగులు నిండాలని గాంధీ మనసారా కోరుకున్నారు.పని చేసే ప్రతి మనిషి కూడా నిజమైన హీరో అని, వారి కృషి ఎప్పటికీ గుర్తుండిపోవాలని ఆకుల గాంధీ అభిలషించారు. కార్మికుల కష్టానికి ఫలితం దక్కాలని, వారి జీవితాలు సంతోషంతో నిండాలని సరికొత్త ఆశలు తీసుకురావాలని ఆకుల గాంధీ వ్యాఖ్యానించారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 140 మేడే వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: చింతూరు లో శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ నాయకులు ఎస్ కే రంజాన్ చింతూరు సెంటర్లో జెండా దిమ్మ వద్ద పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్ కే రంజాన్ మాట్లాడుతూ అంతర్జాతీయం గా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టిందని దీనికి వ్యతిరేకం గా పోరాడాలని కోరారు. అలాగే ఖనిజ సంపదతో సహా దేశంలోని ప్రభుత్వ ఆస్తులు దేశ విదేశీ కార్పొరేట్ సంస్థలకు ధారాధ దర్శనం చేయడానికి దేశ ప్రజలు ప్రతిఘటించాలని కోరారు. మండల కార్యదర్శి తుర్రం మురళి మాట్లాడుతూ బానిస బ్రతుకులకు అంతిమగీతం పాడిన రోజు మే డే అని, కష్టజీవుల ఐక్యత ముందు దోపిడీమూకలు ఓడిన రోజు మే డే అని, ఎర్రటి రక్తం చిందిన రోజు, ఎరుపు జెండా సృష్టించిన రోజు మేడే అని, హక్కులని పోరాటం ద్వారా దక్కుతాయని గొంతెత్తి చాటిన రోజు మే డే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వారణాసి సాంబశివరావు,చల్లా రామయ్య,సోడే రాము తదితర కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై

## శ్రామికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

**- సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగరంలో 14, 15వ డివిజన్లో వివిధ ప్రాంతాల్లో సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఆఫీసు వద్ద సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ జెండా ఆవిష్కరణ చేశారు. బొడ్రాయి సెంటర్లో ముద్ర బోయిన అప్పారావు, ఎస్సీ కాలనీలో పొట్ట నాగేశ్వరరావు, పగడాల బసవయ్య నగర్ లో రాపోలు కొండలు, అంకమ్మ గుడి వద్ద పోతురాజు వెంకటేశ్వర్లు, ముద్ర పోయిన వారి ఇంటి వద్ద తుపాకుల అప్పలస్వామి, ఆటో సెంటర్లో బుడిగె ఉపేందర్ వాగదాని వెంకయ్య ఇంటి వద్ద జంగాల శ్రీనివాస్, జంగాల వెంకటయ్య స్తూపం వద్ద వాగదాని వలరాజు ఎగరవేశారు. అనంతరం కార్మికుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్ఖానాలు, ప్రైవేటు కంపెనీలు చేస్తున్న కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 140 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో కార్మికులు చేసిన పోరాట ఫలితంగా 8 గంటల పనిదినాలు సాధించుకున్నారని. నాటి నుండి ప్రపంచవ్యాప్తంగా మే 1న కార్మికుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. కార్మికుల శ్రమ దోపిడిని నాటి నుండి నేటి వరకు పెట్టుబడుదారులు, ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు, ప్రభుత్వాలు, పాలకులు కొనసాగిస్తున్నాయన్నారు. నేడు మనదేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరించి వేస్తున్నారని దీనివల్ల కార్మికులు కార్మిక సంఘాలను నిర్మాణం చేసుకోనివ్వకుండా, సమ్మెలు, ఇతర అనేక రకాల హక్కులను కోల్పోయే ప్రమాదంలో కార్మిక రంగం ఉందన్నారు. కార్మికులను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడుదారులకు దళారులుగా మారి కార్మికుల శ్రమ దోపిడిని కొనసాగించే కుట్రలు చేస్తున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా శ్రమజీవులు ఐక్యం కాలని శ్రమజీవులకు అండగా సిపిఐ నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, 15వ డివిజన్ కార్యదర్శి రావుల హనుమంతరావు. కొత్తగూడెం శాఖ కార్యదర్శి ముద్రబోయిన అప్పారావు, మత్యపారు సహకార సంఘం అధ్యక్షులు బుడిగ వెంకన్న, సిపిఐ సీనియర్ నాయకులు షేక్ మీరా, చాగంటి వెంకట నరసయ్య, మాకనబోయిన నాగేశ్వరరావు, జంగాల రాజు, వాగదాని వలరాజు, పోతురాజు వెంకటేశ్వర్లు, అఖిల భారత యువజన సమైక్య అధ్యక్ష కార్యదర్శులు తుపాకుల శ్రీకాంత్, లింగం సూరి, మేడా చిన్ని, పొట్ట ప్రసాద్, బుడిగ ఉపేందర్, షేక్ పకీర్ సాబ్, పగడాల వెంకటేశ్వర్లు, చింతకాయల హనుమంతరావు, దొప్ప శ్రీనివాస్, షేక్ రజబ్ ఆలీ, లక్క వీరయ్య, పగడాల శ్రీను, అమరారపు ఉపేందర్, రావుల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, కార్మికుల పక్షపాతి కేసీఆర్

### మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం రైతు బజార్ ఆటో అడ్డా నందు మేడే సందర్భంగా బిఆర్ టియు నాయకులు పాషా,సత్తార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిఆర్ టి యు జెండాను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో కష్టపడి అన్ని దేశాలలో లక్షలాదిగా కార్మికులు ఉద్యమాలు చేసి సాధించుకున్నది మేడే అని తెలిపారు. అనేక రంగాల్లో కార్మికులు తన చమటను చిందించి పని చేస్తున్నారని దేశం,రాష్ట్ర, మానవ ప్రగతికి కార్మికులు ఎంత ముఖ్యమని కార్మికులు పనిచేయటం ఆపేస్తే మొత్తం ప్రపంచం స్తంభిస్తుందని అన్నారు.కార్మికుల త్యాగాలు, వాళ్ళ కష్టాన్ని యావత్ సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంది. బీఆర్ఎస్ హయాంలో కెసిఆర్ పదేళ్ల పాలనలో కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు కు శ్రీకారం చుట్టారు. కార్మికుల వెల్ఫేర్ బోర్డు ద్వారా అనేక విధాలుగా ఆదుకున్నాం అని చెప్పారు. కార్మికుడు పొరపాటున చనిపోతే, గాయపడితే పిల్లల చదువు, పెళ్లిళ్లకి ఆ వెల్ఫేర్ బోర్డు ద్వారా సహాయం అందించాం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రామికులు,కష్టజీవుల కష్టాలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు పేదవాళ్ల గురించి పట్టించుకునే ప్రభుత్వం కాదు అని ఏద్దేవా చేశారు. కార్మికుల పక్షాన నిలవాల్సిన అవసరం ఉంది కార్మికుల పక్షాన అండగా ఉండేందుకు బీఆర్టియు సిద్ధంగా ఉండాలి. బీఆర్టియు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించాలి కార్మికులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా ఉంటుంది అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,నగర మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్ జ్యోతి రెడ్డి,బిక్కసాని జస్వంత్,మాజీ గ్రంథాలయం చైర్మన్ ఖమర్, మాజీ మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, నాయకులు దడాల రఘు, ఎర్రా అప్పారావు,గొల్లపుడి రాంప్రసాద్, పాలడుగు పాపారావు, కనకం భద్రయ్య, షకీనా, గార్లపాటి సంతోష్, గాదె అనిల్, మాటేటి కిరణ్, ఆరెంపుల వీరభద్రం, కోటేశ్వరరావు, ఉస్మాన్, బిక్షం, మాధవి, శైలజ, వెంకట్, జానీ, నగేష్, తిరుమల్, సాగర్, శివ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా మేడే జెండా ఆవిష్కరణలు




రఘునాధపాలెం, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని పువ్వాడ నగర్ గ్రామపంచాయతీ లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా రెండు చోట్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు . శివాయి గూడెం హమాలి సంఘం ఆధ్వర్యంలో మరోచోట మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సీఐటీయూ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి పాల్గొని జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేడే ప్రాధాన్యతను వివరించారు. 8 గంటల పని దినం కోసం ప్రపంచ కార్మిక వర్గం చేసిన పోరాటాలు, త్యాగాలను గుర్తుచేశారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ, ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ, కాంట్రాక్టు విధానాన్ని పెంచుతూ కార్మికుల హక్కులపై దాడి చేస్తున్నాయని విమర్శించారు. కార్మిక వర్గం ఐక్యంగా పోరాడితేనే ఈ విధానాలను తిప్పికొట్టగలమని పేర్కొన్నారు. కనీస వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, కార్మిక సంక్షేమ చర్యలు అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు కూచిపూడి నరేష్, గూగులోత్ కుమార్, కొమ్ము రాంబాబు, కే నవీన్ కుమార్, లత, లక్ష్మణ్, ఉదయ్ కుమార్, గార్లపాటి శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మేడే రోజున సాధు ఇజ్జిగిరి కి ఘన నివాళి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల జడ్ పి ప్రాంతం ఏరియా లో ప్లంబింగ్ అండ్ శానిటరీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు మాట్లాడుతూ సిపిఐ నాయకులు ఇజ్జిగిరి ఆశయాలు త్యాగం గురించి వివరించారు. కార్మికులకు పెరిగిన కూలి గురించి, జాగ్రత్తలు గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు గాదె లక్ష్మి నారాయణ, సిపిఐ వన్ టౌన్ కార్యదర్శి వరద నరసింహారావు , నగర సమితి సభ్యులు సాధు నాగరాజు, ప్లంబింగ్ అండ్ శానిటరీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం గోపి, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవ శ్రీను, అధ్యక్షులు వెంకన్న, నాగమణి, తదితరులు పాల్గొనారు.

## అర్హులైన వికలాంగులందరికీ వాహనాలు అందజేయాలి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 01 నేటి శుభోదయ :అర్హులైన వికలాంగులందరికీ ప్రభుత్వం ప్రత్యేక వాహనాలు అందజేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు.మహిళ శిశు,వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వికలాంగుల ప్రత్యేక వాహనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న బ్యాటరీ వాహనాలకు మోక్షం కలిగిందన్నారు.దరఖాస్తు చేసుకున్న అందరికీ వాహనాలు అందేలా చొరవ చూసుకోవాలన్నారు.తాను సైతం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు కలిసి లేఖను అందజేస్తానన్నారు.కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కోసం అనేక పథకాలను అందజేస్తుందన్నారు.ప్రత్యేక పరికరాలతో పాటు రెండు లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పద్మ,ప్రాజెక్ట్ అధికారి సౌందర్య,కార్పొరేటర్లు స్రవంతి రెడ్డి,మఠం పవన్,బంటు ప్రీతి ప్రవీణ్,న్యాలం సునీత రాజు,మురళి జ్యోతి,శశాంక్,నాయకులు పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ఘనంగా నిర్వహించిన

### ఖమ్మం జిల్లా జెఎస్ఎస్ డైరెక్టర్ వై. రాధాకృష్ణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల ముస్తఫానగర్, సంభానినగర్, రాధాకృష్ణ నగర్, చైతన్య నగర్, పాక బండ బజార్ నందు జేఎస్ ఎస్ సెంటర్ లో మే డేను శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సెంటర్స్ లో కేక్ కటింగ్ చేసి లబ్ధిదారులకు మే డే శుభాకాంక్షలు జె యస్ యస్ డైరెక్టర్ వై రాధాకృష్ణ తెలిపారు. ఈ డైరెక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ కార్మికులకు శ్రమకు తగ్గ గౌరవం ఇచ్చే రోజు మే డే అని తెలిపారు. చమటను నీటిగా చూడొద్దు, అది అభివృద్ధికి జీవం.శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక.శ్రమజీవుల హక్కులకోసం పోరాడిన కార్మిక విజయగీతికా, కుల, మత, ప్రాంత దేశాలకు అతీతంగా తమ శ్రమలో సమాజాన్ని నిర్మించి ప్రపంచం పురోగతికి బట్టలువేసే శ్రామికులకు అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరు పోరాడాలి, పని చేయాలి, తగిన వేతనం పొందాలి అని మన రాజ్యాంగంలో ఒక హక్కు ను మన ప్రియతమా నేత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తెలిపారు అని గుర్తు చేశారు. ఆడ, మగ, పేద, ధనిక, చిన్న, పెద్ద తారతమ్యలను ప్రక్కన పెట్టి ప్రతి పౌరుడు ఈ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో జెఎస్ఎస్ డైరెక్టర్ వై.రాధాకృష్ణ, పదకొండవ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మి, నాగేశ్వరావు,రిసోర్స్ పర్సన్స్ శాంతి, స్రవంతి, వనిత, జాస్మిన్,చాందిని ఆషా, అరీఫా,గౌస్య, అనిత, నరసమ్మ , లబ్ధిదారులు పాల్గొన్నారు.




## నేడు బోదులబండ, ఎల్లుండి కూసుమంచి,

## బచ్చోడు వేదికలుగా 'ప్రజా దర్బార్'

**- నేలకొండపల్లి మండలం బోదులబండలో రేపు మధ్యాహ్నం 2:30కు**

**- ఎల్లుండి ఉదయం 8 గంటలకు కూసుమంచి మండల కేంద్రంలో, మధ్యాహ్నం 2:30 గంటలకు తిరుమలాయపాలెం మండలం బచ్చోడులో**

ఖమ్మం, నేటి శుభోదయ ::: పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే చేర్చే లక్ష్యంతో తెలంగాణ, రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమాలు శనివారం మధ్యాహ్నం 02:30 గంటలకు నేలకొండపల్లి మండలం బోదులబండ క్లస్టర్ పరిధిలోని ప్రజా దర్బార్ బోదులబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనుంది. బోదులబండ, మోటాపురం, రాజేశ్వరపురం, శంకరగిరి తండా, పైనంపల్లి, చెన్నారం, కోరట్లగూడెం, మంగ్రాజుపల్లి, సుర్దేపల్లి, రామచంద్రపురం, కొత్తకొత్తూరు, తిరుమలాపురం గ్రామాల ప్రజలు హాజరు కావొచ్చు.ఆదివారం కూసుమంచి మండలం కూసుమంచి క్లస్టర్ పరిధిలో ఉదయం 08:00 గంటల నుంచి కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనుంది. కూసుమంచి, ఈశ్వరమాదారం, రాజుపేట బజార్, రాజుపేట, గోరిలాపాడు తండా, అజ్మీరా హీరామన్ తండా, జక్కేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ, పెరికసింగారం, మల్లేపల్లి, గట్టుసింగారం, జుజ్జులరావుపేట, మల్లాయిగూడెం, లింగారంతండా, గంగబండ తండా గ్రామాలకు చెందిన ప్రజలు హాజరు కావొచ్చు.అదే రోజు మధ్యాహ్నం 02:30 గంటలకు బచ్చోడు క్లస్టర్ పరిధిలో బచ్చోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనుంది. బచ్చోడు, బచ్చోడు తండా, బీరోలు, ఏలువారి గూడెం, పైనంపల్లి, రాజారం, సోలిపురం, మంగలి బండ తండా, జూపెడ, కాకరవాయి, సుద్దవాగుతండా, ఏనుకుంటతండా గ్రామాలకు చెందిన ప్రజలు హాజరు కావొచ్చు.- చెంతకే యంత్రాంగం వేదికపైనే పరిష్కారం ఈ సదస్సులలో ప్రధానంగా భూ సమస్యలు , ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, పింఛన్లు వంటి అంశాలపై ప్రజల నుంచి విన్నపాలను స్వీకరిస్తారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అన్ని శాఖల ఉన్నతాధికారులు వేదికపైనే అందుబాటులో ఉండాలని, అర్హులైన బాధితులకు తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.సంబంధిత 39 గ్రామాల ప్రజలు తమ సమస్యల దరఖాస్తులతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.